నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

పుల్వామాలో ఇద్దరు జైషే మహ్మద్ ఉగ్రవాదులు హతం.. ఆయుధాలు స్వాధీనం

శ్రీనగర్, మే 30: జమ్మూకశ్మీర్ పుల్వామాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదులు జైషే ఉగ్ర సంస్థకు చెందిన వారని కశ్మీర్ ఐజీపీ విజయ్‌కుమార్ తెలిపారు. ఉగ్రవాదులకు సంబంధించి సమాచారం అందడంతో ఆదివారం రాత్రి భద్రతా బలగాలు, స్థానిక పోలీసుల సంయుక్త బృందం కార్డన్ సెర్చ్ నిర్వహించాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు, బలగాలకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి.

ఆదివారం రాత్రి ఓ ఉగ్రవాది హతమయ్యాడు. సోమవారం ఉదయం మరో ఉగ్రవాదిని మట్టుబెట్టినట్లు ఐజీపీ పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రెండు ఏకే రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గండిపొరా ప్రాంతంలో ఆదివారం రాత్రి ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని పేర్కొన్నారు. రియాజ్ అనే పోలీస్‌ను కాల్చి చంపిన ఘటనలో ఈ ఇద్దరు ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా తెలిపారు.

హైదరాబాద్ మంగళవారం 31-5-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 240 పేజీలు:4 వెల: రూ.1/-

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా టీఆర్ఎస్ పాలన : మంత్రి తలసాని

హైదరాబాద్, మే 30:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దళితుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

సోమవారం మాసాబ్ ట్యాంక్‌లోని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయంలో గల తన కార్యాలయంలో దళితబంధు కార్యక్రమం అమలుపై హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని దళితులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ దళితబంధు అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దళితబంధు నిధులతో లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న యూనిట్లను కేటాయించామన్నారు. మిగిలిన లబ్ధిదారులకు జూన్ 10 వ తేదీలోగా సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్ ల సమక్షంలో యూనిట్లను అందజేసే కార్యక్రమాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ ను మంత్రి ఆదేశించారు.

రెండో విడత దళితబంధు కార్యక్రమం అమలు కోసం బడ్జెట్ లో 17,700 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందని, ఒక్కో నియోజకవర్గ పరిధిలో 1000 మందికి చొప్పున ఈ పథకం వర్తింప చేస్తామన్నారు.

ఇందుకు గాను అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి పథకం అందేవిధంగా చూడాలని అన్నారు.

దళితబంధు ఒక గొప్ప కార్యక్రమం ..

పేదరికాన్ని అనుభవిస్తున్న దళితులు ఆర్థికాభివృద్ధిని సాధించడానికి దళిత బంధు పథకం ఎంతో మేలు చేస్తుందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశంసించారు.

రెండో విడతలో లబ్ధిదారుల సంఖ్య పెద్ద మొత్తంలో ఉన్నందున దరఖాస్తుల స్వీకరణ, యూనిట్ల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.

అనేకమందికి ఉపాధి అవకాశాలు..

దళితబందు పథకంతో అనేకమంది దళితులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంఐఎం ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్, కౌసర్ మొహినోద్దిన్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలాలు పేర్కొన్నారు. అర్హులైన దళితులకే ఈ పథకం వర్తించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, ఎమ్మెల్సీలు ప్రభాకర్, సురభి వాణిదేవి, సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజధానిలో ఈదురుగాలులతో భారీ వర్షం

న్యూఢిల్లీ, మే 30: దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎన్‌సీఆర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో భారీ వర్షాలు కురిశాయి. పెనుగాలులకు పలు చోట్ల చెట్లు నేలకూలాయి. దీంతో విద్యుత్ సరఫరాతో పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రతికూల వాతావరణం కారణంగా విమాన సర్వీసులు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గమనించాలని ఇండిగో ప్రయాణికులకు సూచించింది. వర్షానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

పలు చోట్ల భవనాలకు ఉన్న ఏసీలు వేలాడుతూ కనిపించాయి. గాలివాన కారణంగా చెట్లు నేలకూలడంతో పలు చోట్ల వాహనాలపై పడిపోయాయి. దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. మండి హౌస్, రైసినా రోడ్డు, జంతర్‌మంతర్, ఐటీఓ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఢిల్లీతో పాటు గుర్గావ్, నోయిడాలోనూ వర్షం కురిసింది. ఇదిలా ఉండగా.. సోమవారం పశ్చిమ, వాయువ్య, దక్షిణ, నైరుతి ఢిల్లీకి ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

రోహ్తక్, భివానీ, చర్ఖీ, దాద్రీ, మట్నైల్, ఝజ్జర్, ఫరూఖ్ నగర్, కోస్లీ, సోహనా, రెవారీ, పల్వాల్, బవాల్, నుహ్, ఔరంగాబాద్, హోడల్ (హర్యానా) తదితర ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం సైతం దేశ రాజధానిలో పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. గతవారం ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి నెట్లు నేలకూలగా.. విమాన సర్వీసులు ప్రభావితమయ్యాయి.

నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం : మంత్రి తలసాని

హైదరాబాద్, మే 30: నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా ప్రభుత్వం వదిలిపెట్టదని, కఠిన చర్యలు తప్పవని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం మంత్రి శ్రీనివాస్ యాదవ్ ను వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసంలో ఇటీవల బేగంబజార్‌లో దారుణ హత్యకు గురైన నీరజ్ పవార్ భార్య సంజన, తల్లి నిషా పవార్ మంత్రిని కలిశారు.

నీరజ్ హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని మంత్రిని కోరారు. నీరజ్ హత్యకు కారకులైన వారు ఎవరైనా ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షిస్తామని వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇలాంటి సంఘటనలను ఉపేక్షించబోదని చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌తో ఫోన్‌లో మాట్లాడి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట రాజస్థానీ సైనిక్ క్షత్రియ్ సంఘ్ అధ్యక్షుడు రాంపాల్ దౌడ, జగదీష్ ప్రసాద్ పవార్ఉన్నారు.

సివిల్స్‌లో టాప్ ముగ్గురూ అమ్మాయిలే..

న్యూఢిల్లీ, మే 30:సివిల్స్ పరీక్షల్లో అమ్మాయిలు అదరగొట్టారు. టాప్ మూడు ర్యాంక్‌లను మహిళలే చేజిక్కించుకున్నారు. సివిల్ సర్వీసెస్ 2021 ఫలితాలను ఇవాళ రిలీజ్ చేశారు. శ్రుతి శర్మ టాప్ ర్యాంక్ సాధించింది. సివిల్స్‌లో 685 మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లు యూపీఎస్సీ వెల్లడించింది. శ్రుతి శర్మకు ఫస్ట్ ర్యాంక్ రాగా, అంకితా అగర్వాల్, గామిని సింగ్లాలకు రెండవ, మూడవ ర్యాంక్‌లు వచ్చాయి.

సత్తాచాటిన తెలుగోళ్లు.. యశ్వంత్‌కు 15వ ర్యాంక్.. సివిల్స్ ఫలితాల్లో మన తెలుగు విద్యార్థులు సత్తా చాటారు.

యశ్వంత్ కుమార్ రెడ్డి 15 వ ర్యాంకు సాధించగా పూసపాటి సాహిత్య 24వ ర్యాంక్, కొప్పిశెట్టి కిరణ్మయి 56, శ్రీపూజ 62, గడ్డం సుధీర్ కుమార్ రెడ్డి 69, ఆకునూరి నరేశ్ 117, అరుగుల స్నేహ 136, బి చైతన్య రెడ్డి 161, ఎస్ కమలేశ్వర్ రావు 297, విద్యామరి శ్రీధర్ 336, దిబ్బడ అశోక్ 350, గూగులావత్ శరత్ నాయక్ 374, నల్లమోతు బాలకృష్ణ 420, ఉప్పులూరి చైతన్య 470, మన్యాల అనిరుధ్ 564, బిడ్డి అఖిల్ 566, రంజిత్ కుమార్ 574, పాండు విల్సన్ 602, బాణావత్ అరవింద్ 623, బచ్చు స్మరణ్‌రాజ్ 676వ ర్యాంకు సాధించారు.

వద్దిరాజు రవి చంద్రను అభినందించిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, మే 30:రాజ్యసభ సభ్యుడిగా పదవీ ప్రమాణం చేసిన వద్దిరాజు రవి చంద్రను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభినందించారు. సోమవారం రాజ్యసభలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు రవిచంద్రతో ప్రమాణం చేయించారు.

అనంతరం మంత్రి ఎర్రబెల్లి, మంత్రి సత్యవతి రాథోడ్, టీఆర్ఎస్ పార్లమెంటరీ నాయకుడు కేకే, లోకసభలో టీఆర్ఎస్ ఎంపీలు నామా నాగేశ్వర రావు, మాలోత్ కవిత, పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బస్వరాజు సారయ్య, బండా ప్రకాశ్, తాతా మధు, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్, వరంగల్ మహా నగర మేయర్ గుండు సుధారాణి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వాసుదేవ రెడ్డి, నాగూర్ల వెంకన్న, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు రవి చంద్ర కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ వద్ది రాజు రవి చంద్రకు మంచి అవకాశం కల్పించారు. పార్లమెంటులో రవి చంద్ర రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల గొంతుక అవుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం.. రామ్‌గోపాల్‌పేట ఇన్‌స్పెక్టర్‌పై వేటు

హైదరాబాద్, మే 30: నగరంలోని రాంగోపాల్‌పేట ఇన్‌స్పెక్టర్‌పై వేటు పడింది. ఇన్‌స్పెక్టర్ సైదులును కమిషన్ కార్యాలయానికి అటాచ్ చేస్తూ సీపీ సీవీ ఆనంద్ (అంనిజీనిట)ఆదేశాలు జారీ చేశారు. విధినిర్వహణలో సీఐ సైదులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమకంగా నడుస్తున్న పబ్‌లపై నిర్లక్ష్యం వహించారిని, అర్ధరాత్రి వరకు పబ్బులు తెరిచి ఉంచినా పట్టించుకోకపోవడంతో సీపీ ఆయనపై చర్యలు తీసుకున్నారు.

రామ్‌గోపాల్‌పేట్‌లో అనుమతులు లేకుండా నడుస్తున్న తకీల పబ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు రైడ్ నిర్వహించారు. అర్ధరాత్రి దాటినప్పటికీ పబ్‌ను నడుపుతున్నట్లు గుర్తించారు. పబ్ నిర్వహాకులతోపాటు 18 మందిని అరెస్టు చేశారు. ఈ వ్యవహారం సీరియస్ అయిన సీపీ.. ఇన్‌స్పెక్టర్‌ను కమిషనరేట్ కార్యాలయానికి అటాచ్ చేశారు. సీఐ సైదులు స్థానంలో రాంగోపాల్‌పేట్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌ను ఇంచార్జిగా ఎస్‌హెచ్‌ఓగా నియమించారు.

జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం - టిబి రోగులకు మరింత సదుపాయ సహకారాలు

హైదరాబాద్, మే 30:టిబి రోగులకు ఉచిత టిబి నిర్ధారణ పరీక్షలు, మందులు, ప్రతి నెల పోషణ భత్యం రూ. 500 లతో పాటు, అదనంగా బియ్యం, పప్పులు, నూనె లాంటి పదార్థాలు, పౌష్టికాహారం, వృత్తిపరమైన శిక్షణ, ఇతర రోగ నిర్ధారణ తదితర సేవలు అందివ్వాలని నిర్ణయించడం జరిగిందని జిల్లా క్షయ నిర్మూలన అధికారి తెలియ జేశారు.

ఈ సహాయం ఒక సంవత్సర కాలంపాటు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ సహాయం పొందగోరు టిబి రోగులు ముందుగా వారి సమ్మతిని టిబి కార్యక్రమ అధికారులకి అందించవలెను. సమ్మతిని ఆన్ లైన్ ద్వారా గాని, లేదా సమ్మతి పత్రాన్ని సంతకం చేసి టిబి కార్యక్రమ అధికారులకి అందివ్వాలి. సమ్మతిని ఇచ్చిన వారే అర్హులు. మరిన్ని వివరాలకు గూగల్ ప్లే స్టోర్ నుంచి టిబి ఆరోగ్య సాధి (ఃఙజీతీనీణఎజీ రాజీబిష్టతి) యాప్ నివారి మొబైల్ లో పొందుపరచగలరు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను, ఔత్సాహిక దాతలు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో లేక ఒక టిబి యూనిట్ స్థాయిలో టిబి రోగులకు సంస్థలు లేదా దాతలు సేవలు అందించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు.

టిబి నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు క్రియాశీలక పాత్ర పోషించి 2025 నాటికి భారతదేశం టిబి రహిత దేశంగా ఎదగాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని జిల్లా క్షయ నిర్మూలన అధికారి పేర్కొన్నారు. 2025వ సంవత్సరానికి భారతదేశాన్ని టిబి రహిత దేశంగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నాయి. ఈ విషయంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం కింద సేవలు అందుతున్న టిబి రోగులకు మరింత మెరుగైన సేవలు, అదనపు సహాయం అందివ్వాలని ప్రభుత్వాలు నిర్ణయించినట్లు తెలిపారు.

పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీసే బాధ్యత తల్లిదండ్రులదే : సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

హైదరాబాద్, మే 30:పిల్లలు, విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కోరారు. పిల్లలను స్మార్ట్ ఫోన్లకు బందీలు కాకుండా ఖాళీ సమయాల్లో సాంప్రదాయ బద్ధంగా భగవద్గీత పట్టించేలాగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ మేరకు సికింద్రాబాద్ లోని బోయినపల్లి కృష్ణా నగర్ లో, శ్రీ సాయి శివ శక్తి చారిటబుల్ ట్రస్ట్ వారి సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేడీ లక్ష్మీనారాయణ విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. అంతకు ముందు నిర్వాహకులు, అర్చకులు లక్ష్మీ నారాయణకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంప్ నందు వేదిక్ మాథ్స్, యోగ, చిత్రలేఖనం, సంగీతం భగవద్గీత శ్లోకాల పారాయణం వంటి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు వెంకట్ నిష్ఠల మాట్లాడుతూ? ఐస్ఓ సర్టిఫికెట్ కలిగిన అతి కొద్ది దేవాలయాల్లో తమ సాయిబాబా దేవాలయం ఒకటిని ఇక్కడ దేవాలయ ప్రాంగణంలోనే వృద్ధాశ్రమం, గోశాల హాస్పిటల్ లేబరేటరీ, మెడికల్ షాపు నిర్వహిస్తున్నామని, 25 సంవత్సరాలుగా నిర్విరామంగా సమ్మర్ క్యాంపు ద్వారా సుమారు ఎంతో మంది భగవద్గీత శ్లోకాల నందు నిష్ణాతులైన విద్యార్థులను సమాజానికి అందించినట్లు తెలిపారు. తదుపరి జేడీ లక్ష్మీనారాయణను ట్రస్ట్ కమిటీ సత్కరించారు.

ఇటువంటి మహోన్నత కార్యక్రమాలు నిర్విస్తున్న ట్రస్ట్ సేవలను లక్ష్మీనారాయణ ప్రశంసించారు. తదుపరి ట్రస్ట్ అధ్యక్షుడు నిష్ఠల వెంకట్ దంపతులకు జెడి ఫౌండేషన్ భద్రాచలం ద్వారా శ్రీ సీతారాముల స్వామి చిత్రపటమును లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా కార్పొరేటర్ నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నటరాజ్ తో పాటు జేడీ ఫౌండేషన్ సభ్యులు మురళి మోహన్ కుమార్, నాగ మోహన్, శరచ్చంద్ర రమేష్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం



కం॥ ఈ భారతదేశమునకు
ప్రాభవమునాసంగు కవితా పాటలు పాడన్
నా బిడ్డలు సృష్టి జేసిన
"శోభిత" కందిరీలు సుమధుర సుగంధమెప్పుడో!!

(మే 31 గాయని శోభిత పుట్టిన రోజు..) -రాధశ్రీ

సెల్: 9494481210

'పిఎమ్ కేర్స్ ఫార్ చిల్డ్రన్ స్కీము' లో భాగం గా ప్రయోజనాల ను విడుదల చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 30:నాగం గా ప్రయోజనాల ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారిలో కేంద్ర మంత్రి శ్రీమతి స్మృతి ఇరానీ, మంత్రిమండలి లో అనేక మంది సభ్యులు మరియు ముఖ్యమంత్రులు ఉన్నారు.

హాజరైన జన సముదాయాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, కరోనా కారణం గా ఆప్తుల ను కోల్పోయిన బాలల జీవనం లో ఎదురైన ఇక్కట్టుల పట్ల సహానుభూతి ని వ్యక్తం చేశారు. "ప్రతి రోజూ ఒక పోరాటం, ప్రతి రోజూ ఎన్నెన్నో సవాళ్ళు. ఈ రోజు న మనతో పాటు ఉన్న బాలల యొక్క బాధ ను మాటల లో చెప్పాలి అంటే అది ఎంతో కష్టం. మరి వారి కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది" అని ప్రధాన మంత్రి బాలల తో అన్నారు. తాను ఒక ప్రధాన మంత్రి గా కాక ఒక కుటుంబ సభ్యుని గా మాట్లాడుతున్నట్లు వారి తో ఆయన చెప్పారు.

ఇటువంటి పరిస్థితుల లో, "తమ తల్లి ని మరియు తండ్రి ని ఇద్దరి ని పోగొట్టుకొన్న కరోనా ప్రభావిత బాలల కు ఎదురైన ఇక్కట్టుల ను తగ్గించడం కోసం చేపట్టిన ఒక చిన్న ప్రయాసే పిఎమ్ కేర్స్ ఫార్ చిల్డ్రన్. అంతేకాదు, దేశం లో ప్రతి ఒక్క వ్యక్తి ఈ పూర్తి సంవేదనశీలం తో మీతో పాటు ఉన్నారు అనే నిజాని కి పిఎమ్ కేర్స్ ఫార్ చిల్డ్రన్ అనేది ఒక ప్రతిబింబం"అని కూడా ప్రధాన మంత్రి అన్నారు. ఎవరికైనా ఉన్నత విద్య ను చదువుకొనేందుకు రుణం లేదా ప్రొఫెషనల్ కోర్సు కు రుణం కావాలి అంటే అందుకు పిఎమ్-కేర్స్ సాయపడుతుంది అని ప్రధాన మంత్రి తెలిపారు. ఇతర రోజువారి అవసరాల కోసం, సర్దుబాటు ల కోసం వేరే పథకాల ద్వారా వారికి ప్రతి నెలా 4 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. 23 ఏళ్ళ వయస్సు వచ్చిన తరువాత బాలల కు ఇచ్చే 10 లక్షల రూపాయల కు అదనం గా ఆయుష్మాన్ కార్డు ద్వారా ఆరోగ్య సంరక్షణ కవచాన్ని అందించడం జరుగుతుంది. మానసిక అండదండ ల కోసం 'సంవాద్ హెల్ప్ లైన్' ద్వారా కౌన్సెలింగ్ ఉంటుంది అని ఆయన వివరించారు.

మహమ్మారి తాలూకు అత్యంత వేదన భరిత ప్రభావాన్ని ఇంతటి ధైర్యం తో ఎదుర్కొన్నందుకు గాను బాలల కు ప్రధాన మంత్రి వందనం చేశారు. తల్లి తండ్రుల ప్రేమ ను ఏదీ భర్తీ చేయజాలదు అని ఆయన అన్నారు. "ఈ కఠినమైన కాలం లో భరత మాత మీ బాలలు అందరి వెన్నంటి ఉంది." ఈ బాధ్యత ను పిఎమ్ కేర్స్ ఫార్ చిల్డ్రన్ ద్వారా నెరవేర్చడం కోసం దేశం ప్రయత్నిస్తోంది అని ఆయన అన్నారు. మహమ్మారి విజృంభించిన కాలం లో మానవీయ కరుణ ఉప్పొంగిన ఘటనల ను గురించి, ప్రత్యేకించి బాధితుల సంక్షేమం కోసం ప్రజలు ఏ విధం గా తోడ్పాటు ను అందించింది ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చారు. ఆసుపత్రుల ను సన్నద్ధం గా ఉంచడం లో, వెంటిలేటర్ లను కొనుగోలు చేయడం, ఇంకా ఆక్సీజన్ ప్లాంటుల ను ఏర్పాటు చేయడం లో ఈ నిధి సాయపడింది అని ప్రధాన మంత్రి వివరించారు. దీనితో ఎంతో మంది ప్రాణాల ను, మరెన్నో కుటుంబాల భవిష్యత్తు ను కాపాడడం సాధ్యపడింది అని ఆయన పేర్కొన్నారు.

నిరాశ కమ్ముకొన్న వేళ లోనూ మనం మన పట్ల నమ్మకాన్ని కలిగి ఉన్నామా అంటే అప్పుడు ఒక కిరణం తప్పక కనుపిస్తుంది అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. దీనికి ఒక పెద్ద ఉదాహరణ మన దేశమే అని ఆయన ప్రస్తావించారు. నిరాశ ను ఓటమి గా మారనివ్వకండి అని బాలల కు ప్రధాన మంత్రి సలహా ఇచ్చారు. మీ పెద్దల మరియు మీ గురువుల మాటల ను సావధానం గా వినండి అని బాలల తో ఆయన చెప్పారు. ఇటువంటి కష్టమైన కాలాల్లో మంచి పునస్తకాలే వారి విశ్వసనీయమైన స్నేహితులు కాగలుగుతాయి అని కూడా ఆయన అన్నారు. వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడవలసింది గాను, ఫిట్ ఇండియా మూవ్ మెంట్ లో, ఖేలో ఇండియా లో పాలుపంచుకొని నాయకత్వం వహించండి అని కూడా ఆయన వారిని కోరారు. యోగ దినం లో సైతం పాలుపంచుకోండంటూ వారికి ఆయన సూచన చేశారు. ప్రతికూల వాతావరణం లో భారతదేశం తన బలం మీద బరోసా పెట్టుకొంది అని ఆయన అన్నారు. "మనం మన శాస్త్రవేత్తల పైన, మన వైద్యుల పైన, మన యువత పైన బరోసా పెట్టుకొన్నాం. మరి మనం ప్రపంచాని కి ఒక బాధ గా మిగిలిపోలేదు, ఒక ఆశాకిరణం లా బయటకు వచ్చాం. మనం ఒక సమస్య కాలేదు, అంతకంటే పరిష్కారాన్ని అందించే వాళ్ళం గా బయల్పడ్డాం. మనం ప్రపంచం లోని అనేక దేశాల కు మందుల ను, టీకా మందుల ను పంపించాం. ఇంత పెద్ద దేశం లో మనం వేక్సీన్ ను ప్రతి ఒక్క పౌరుని చెంతకు, పౌరురాలి చెంతకు తీసుకు పోయాం" అని ఆయన అన్నారు. మన దేశం అత్యంత వేగం గా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ వలె ముందంజవేస్తున్నది; మరి ప్రపంచం సరికొత్త ఆశ తో, విశ్వాసం తో మనకేసి చూస్తున్నది అని ఆయన అన్నారు. ఈ రోజు న ఎప్పుడైతే తన ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకొంటోందో, మరి దేశం యొక్క ఆత్మవిశ్వాసం, పౌరుల లో వారి పట్ల వారి కి బరోసా ఇది వరకు ఎన్నడు ఎరుగని స్థాయి లో ఉందని చెప్తూ ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. 2014వ సంవత్సరం కన్నా ముందు దేశం అవినీతి లో, వేల కొద్దీ కోట్ల కుంభకోణాల లో, బంధుప్రీతి తో, దేశం అంతటా ఉగ్రవాద సంస్థల వ్యాప్తి తో, ప్రాంతీయ భేద భావాల తో చిక్కుకొని ఉండేది. అది ఇప్పుడు ఈ విషవలయం నుంచి బయటపడుతోంది. "బాలల్లారా, అత్యంత కఠినమైన రోజు లు కూడా వెనుకబడిపోతాయి అనడానికి ఇది కూడా ఒక ఉదాహరణ" అని ఆయన అన్నారు.

నేపాల్ విమాన ప్రమాదం.. 14 మృతదేహాలు వెలికితీత

న్యూఢిల్లీ, మే 30:నేపాల్ విమాన ప్రమాదంలో ఒక్కరు కూడా బతికి ఉండే అవకాశం లేదని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 14 మంది మృతదేహాలను వెలికి తీశామని, మిగతావారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. తారా ఎయిర్‌లైన్స్‌కు చెందిన 9 ఎన్-ఏఈటీ ట్విన్ విమానం ఆదివారం ఉదయం 9.55 గంటల సమయంలో ముస్తాంగ్‌లో గల్లంతైన విషయం తెలిసిందే.

విమానం ఆచూకీని సోమవారం ఉదయం సైన్యం గుర్తించింది. ప్రతికూల వాతావరణం ఉండటంతో సన్సోవార్‌లో ఉన్న కొండల అంచులను ఢీకొట్టిన విమానం 14,500 అడుగుల లోతులో పడిపోయింది. దీంతో విమానం ఆచూకీని గుర్తించడానికి అధికారులకు అసల్యమయింది. ప్రమాద సమయంలో విమానంలో 22 మంది ఉన్నారు. వారిలో నలుగురు భారతీయులు కూడా ఉన్నారు.

కాగా, సోమవారం ఉదయం గాలింపు, సహాయక చర్యలు ప్రారంభించిన సైన్యం సన్సోవార్ సమీపంలో శకలాలను గుర్తించారు.

విమానం ఎత్తునుంచి కిందపడిపోవడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడియాయని, విమాన శకలాలుకు వంద మీటర్ల దూరం వరకు పడిపోయాయని ఆర్మీ అధికారులు వెల్లడించారు.

ఇప్పటివరకు 14 మృతదేహాలను వెలికితీశాని, వారిలో ఐదు మృతదేహాలు పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉన్నాయని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఖట్మండులోని దవాఖానకు తరలించామన్నారు. చిన్న హెలికాప్టర్ల సాయంతో ఘటనా స్థలానికి చేరుకున్నామని.. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

మంకీపాక్స్ తో ప్రజారోగ్యానికి పొంచిఉన్న ముప్పు.. హెచ్చరించిన డబ్ల్యూహెచ్‌వో

లండన్, మే 30: ప్రజారోగ్యానికి మంకీపాక్స్ (ఓనీనినవఎజూనీలీ) ముప్పు పొంచి ఉన్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊ) హెచ్చరించింది. ప్రపంచ వ్యాప్తంగా వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఇప్పటివరకు 23 దేశాల్లో 257 కేసులు నమోదయ్యాయని తెలిపింది. మరో 120 మందిలో లక్షణాలను గుర్తించామని వెల్లడించింది. కొన్ని దేశాల్లో బయటపడిన మంకీపాక్స్ వేగంగా వ్యాప్తిచెందుతున్నదని ఆందోళన వ్యక్తంచేసింది.

వైరస్ సమూహ వ్యాప్తి ప్రారంభమైతే.. చిన్నారులు, రోగ నిరోధక శక్తి లేనివారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి ముప్పు పొంచిఉన్నదని డబ్ల్యూహెచ్‌వో వెల్లడించింది. త్వరలోనే భారీసంఖ్యలో కేసులు నమోదయ్యే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని, వ్యాక్సిన్లను సమకూర్చుకోవాలని సూచించింది.

ప్రాణాలు లాగేస్తున్న పొగాకు దురలవాట్లు

(31 మే 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం' సందర్భంగా)

పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్ల మీద 'పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం' అనే హెచ్చరిక పెద్ద అక్షరాల్లో ముద్రించబడి ఉంటుంది. మన అనుమతితోనే నెమ్మదిగా నెమ్మదిగా కొద్ది కొద్దిగా ప్రాణాలను లాగేసే పొగాకు ఉత్పత్తుల దుష్ప్రభావం పలు వ్యాధులకు కారణమై చివరకు మరణమే శరణ్యం అవుతుంది. అన్నీ తెలిసిన నవ మానవుడు చావు నోట్లో తల పెట్టడం విచారకరం. పొగాకు దురలవాటుతో ప్రపంచవ్యాప్తంగా సాలీన 8 మిలియన్ల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ప్రతి ఏటా పరోక్షంగా 'సెకండ్ హాండ్ స్మోకింగ్' వల్ల ఒక మిలియన్ అమాయకులు చనిపోయడం జరుగుతున్నది. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం 20వ శతాబ్దంలో 100 మిలియన్ల మరణాలు పొగాకు కారణంగా జరిగాయని తేలింది. ప్రపంచ కాన్సర్ మరణాల్లో 25 శాతం పొగాకు వాడకంతోనే జరుగుతున్నాయి. ఈ ప్రాణాంతక దురలవాట్లకు బానిసలైన జనం నేడు కరోనా వలలో పడితే, అనారోగ్య అగ్నికి ఆజ్యం పోసినట్లు, అతి ప్రమాదకరం కానుందని వైద్యులు సూచిస్తున్నారు. పొగ తాగడంతో నేరుగా ఊపిరితిత్తులు బలహీనపడి, కోవిడ్-19 సోకిన వారిలో ఊపిరి అందక క్షణాల్లో కన్ను మూయడం చూస్తున్నాం. పొగాకు ఉత్పత్తుల్లో సిగరెట్, బీడి, చుట్ట, జర్దా, పొగాకు నమలడం, హీటెడ్ టొబాకో ప్రొడక్ట్స్, ముక్కు పొడి (నశం), టొబాకో క్రీమ్, పొగరాని పొగాకు, డోఖ, హుక్క, క్రెటెక్, రోలీస్, టొబాకో పైప్ లాంటివి అనేకం వస్తాయి. వీటిలో సిగరెట్, బీడీల దురలవాటు ఉన్న వారికి ప్రమాదం అధికంగా కనిపిస్తుంది.

కరోనా కల్లోల సమయంలోనైన పొగాకు వాడకాన్ని త్యజించి, పోషకాహారం తింటూ, వ్యాధినిరోధకశక్తిని పెంచుకోవాలని సూచిస్తున్నారు. పొగాకు అలవాటును త్యజించడం కొంత కష్టమే అయినా పట్టుదలతో క్రమంగా పొగాకుకు దూరం కావాలనే అవగాహన కల్పించుటకు ప్రతి ఏటా 31 మే రోజున 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం' పాటించుట జరుగుతున్నది. ఈ వేదికగా సామాన్య ప్రజలకు, విద్యార్థినీవిద్యార్థులకు పొగాకు దురలవాటు పట్ల అవగాహన కల్పించడంతో పాటు 'పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ' చేయించాలి. 1987లో ఐరాస మరియు డబ్ల్యూహెచ్ఓలు సంయుక్తంగా 31 మే 1988 నుంచి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం నిర్వహించాలని తీర్మానించారు. ఈ ఏడాది నినాదంగా 'కమిట్ టు క్విట్' అనే అంశాన్ని తీసుకున్నారు.

పొగాకు వాడకాన్ని మానేసిన ఉత్తముల్లో హార్ట్ రేట్ తగ్గుతూ, రక్తంలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయి పడిపోతూ, రక్త ప్రసరణ పెరిగి ఊపిరితిత్తులు చురుకుగా పని చేస్తాయి. దీనితో దగ్గు, శ్వాస ఇబ్బందులు తొలగి పోతాయి. పొగాకు వినియోగానికి సెలవు పలికితే గుండె జబ్బులు, స్ట్రోక్‌లు మరియు లంగ్ కాన్సర్ అవకాశాలు తగ్గుతాయి. పొగాకు అలవాటుతో దంత సమస్యలు, చర్మం ముడతలు, దుర్వాసనలు, సొరియాసిస్, చర్మం/పెదవులపై మచ్చలు, కంటి జబ్బులు, వినికిడి లోపం, మానసిక క్షీణత, అల్జీమర్స్ వ్యాధి, మహిళల్లో రుతుస్రావ సమస్యలు, శరీర కణజాలానికి ఆక్సీజన్ కొరత, జీర్ణనాళ సమస్యలు, ఎముకల బలహీనత, వ్యాధి నిరోధకశక్తి తగ్గడం లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. పొగాకులో నికోటిన్ ఆక్కలాయిడ్ లాంటి 70కి పైగా ప్రమాదకర రసాయనాలు దుష్ప్రభావాలను కలుగిస్తున్నాయి. ఫస్ట్ అండ్ సెకండ్ హాండ్ స్మోకింగ్ వల్ల టిబి మరియు టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం పెరుగుతుంది. ఈ-సిగరెట్ల వాడకంతో కౌమార దశ యువత మరియు పిల్లలు అనారోగ్యాల పాలు అవుతున్నారు. పొగాకు దురలవాటుతో ఆరోగ్యానికే కాకుండా ఆర్థిక స్థితికి కూడా నష్టం కలుగుతూ, సమాజంలో చిన్న చూపుకు లోనవుతారు. ఆరోగ్యానికి అతి హానికరమని ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వాలు పొగాకు, ఆల్కహాల్, మాదకద్రవ్యాలను నిషేధిస్తే బాగుంటుందని బాధ్యతగల పౌరులు సూచిస్తున్నారు. అందరికి సులభంగా అందుబాటులో ఉన్నపుడు దురలవాటును మానడం అతి కష్టం.

ఒక సగటు వ్యక్తి తన జీవితకాలంలో పొగాకు వాడకంతో వ్యక్తిగత ధనం, వైద్య ఖర్చులు, పనిలో శ్రద్ధ తగ్గడం, కార్యదక్షత తగ్గడం లాంటి కారణాలతో 1.4 మిలియన్ల డాలర్ల ధననష్టం మరియు 10 ఏండ్ల జీవిత కాలం తగ్గుతుందని అంచనా వేయబడింది. పొగాకు అలవాటుతో పేదరికం పెరుగుతూ, నిత్యావసరాలకు లోటు కలుగుతుంది. పురుషుల్లో పొగాకు అలవాటుతో సంతానం కలగడం కష్టం కావచ్చు. స్త్రీలలో పొగాకు అలవాటుతో సంతానలేమి జరుగుతుంది. పొగాకు దురవాటుకు లోనైన వారిలో 50 శాతం మందిలో జీవితకాలం తగ్గుతుంది. పొగాకును నోట్లో పెట్టుకుని నమిలే దురలవాటు ఉన్న వారిలో నోటి కాన్సర్, దంతాలు బలహీనపడడం, దంతాలు రంగు మారడం, చిగురు జబ్బులు, పెదవుల మచ్చలు మరియు తెల్ల మచ్చలు కనిపిస్తాయి. పొగాకు వాడకం పెరిగిన కొద్దీ దేశ పేదరికం కూడా పెరుగుతుంది.

సిగరెట్ తాగిన తరువాత వదిలే పీకలతో ఆర్సినిక్, లెడ్, నికోటిన్, ఫార్మాల్డిహైడ్ లాంటి ప్రమాదకర రసాయనాలు మరియు పొగతో కార్బన్ మోనాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్ మరియు మీథేన్‌లు విడుదలై పర్యావరణానికి హాని కలుగుతుంది. విశ్వవ్యాప్తంగా సాలీన 6 ట్రిలియన్ల సిగరెట్లు త్రాగడానికి వాడుకునే 3 ట్రిలియన్ల అగ్గి పెట్టెలు తయారు చేయడానికి 9 మిలియన్ల చెట్లు నరకడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 2 లక్షల హెక్టార్లలో పొగాకు పంట పండుతూ, కొన్ని ప్రదేశాల్లో అడవులు నరికివేస్తూ పొగాకు పంట పండించడం జరుగుతున్నది. పొగాకు దురలవాటుకు తిలోదకాలిచ్చి, కుటుంబ సౌభాగ్యాలకు పునాదులు వేసుకోవడానికి తక్షణమే కంకణబద్ధులం అవుదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

"బాలల కోసం పీఎం కేర్స్" పథకం కింద మే 30న ప్రయోజనాలను విడుదల చేయనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మే 30:"బాలల కోసం పీఎం కేర్స్" పథకం కింద ప్రయోజనాలను 2022 మే 30న ఉదయం 10:30 గంటలకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థులకు ఉపకార వేతనాలను ప్రధాని బదిలీ చేస్తారు. అదే సమయంలో "బాలల కోసం పీఎం కేర్స్" పథకం పాస్ బుక్, ఆయుష్మాన్ భారత్ - ప్రధానమంత్రి జనారోగ్య యోజన కార్డును కూడా బాలలకు అందజేస్తారు.

"బాలల కోసం పీఎం కేర్స్" పథకాన్ని 2021 మే 29న ప్రధానమంత్రి ప్రారంభించారు. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో తల్లిదండ్రులను లేదా చట్టబద్ధ సంరక్షకులను లేదా దత్తత తీసుకున్న తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు చేయూతనిచ్చేందుకు ఈ పథకం ప్రవేశపెట్టబడింది. కాగా, 2020 మార్చి 11 నుంచి 2022 ఫిబ్రవరి 28 మధ్య అనాథలైన పిల్లలు ఈ పథకం కింద లబ్ధి పొందడానికి అర్హులు. అటువంటి పిల్లలకు సమగ్ర సంరక్షణ, భద్రతతోపాటు భోజన, నివాస సౌకర్యం కల్పించడం ఈ పథకం లక్ష్యం. తద్వారా ఉపకార వేతనం, విద్యాభ్యాసం ద్వారా వారికి సాధికారత కల్పిస్తారు. ఆ విధంగా వారు తమ కాళ్లమీద తాము నిలబడగలిగే ఆత్మవిశ్వాసం ఇవ్వబడుతుంది. ఇందుకోసం వారికి 23 సంవత్సరాలు వచ్చేదాకా రూ.10 లక్షల నిధి సమకూరుస్తుంది. అంతేకాకుండా వారి శ్రేయస్సు కోసం ఆరోగ్య బీమా కూడా కల్పిస్తుంది. ఈ పథకం కింద బాలలు పేర్లు నమోదు చేసుకోవడం కోసం జూఎఇ జీతీవబటనీతీఇ ష్ట్రతిశ్రీటతీవని.తిని పోర్టల్ ఏర్పాటు చేయబడింది. ఇది ఏకగవాక్ష వ్యవస్థ కాగా.. బాలలకు ఆమోద ప్రక్రియ సహా ఇతరత్రా సహకారం అందిస్తుంది.

పేదలకు వరం.. సీఎం సహాయనిధి

హైదరాబాద్, మే 30: ప్రజా సంక్షేమంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తున్నదని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన బాలరాజుకు సీఎం సహాయనిధి నుంచి రూ.60 వేల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును ఆదివారం మంత్రి తన కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. సీఎం సహాయనిధి, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి నిరుపేదల పాలిట వరంగా మారాయన్నారు. కరోనా కష్ట కాలంలో కూడా సీఎం సంక్షేమ పథకాలను కొనసాగించారని తెలిపారు. సీఎం సహాయనిధితో పేదలు కార్పొరేట్ వైద్యాన్ని పొందుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, నాయకులు సింహాల్ యాదవ్, గోమారం శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ధన్‌రాజ్ నాయక్ పాల్గొన్నారు.

బోడుప్పల్ కార్పొరేషన్ 23వ డివిజన్ పరిధి.కమలానగర్‌కు చెందిన ఎస్ బాలకృష్ణ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.45వేల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును లబ్దిదారుడికి కార్పొరేటర్ వెంకటేశ్‌యాదవ్ ఆదివారం అందజేశారు. టీఆర్ఎస్ నాయకులు లోకేశ్, రాంచందర్, మల్లేశ్ పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో ఆహ్లాదకర పార్కులు

హైదరాబాద్, మే 30: నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాలను ఆహ్లాదకరమైన పార్కులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ వసంతనగర్ కాలనీలో వసంతవనం పార్కులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎనిమిదేండ్ల టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని సాధించిందన్నారు. దీనిలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ఆదర్శవంతంగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు.

కాలనీలు, బస్తీల్లో అభివృద్ధికి నోచుకోని ఖాళీ స్థలాలను పార్కులుగా, క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వసంతనగర్ కాలనీలోని పార్కులో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఓపెన్ జిమ్, యాంపీ థియేటర్, యోగా సెంటర్ నిర్మాణ పనులు జరిగాయని.. మిగిలిన పనులను పూర్తి చేసేందుకు మరో కోటి రూపాయల నిధులను కేటాయించినట్లు తెలిపారు. పార్కులో పిల్లలు యువకులు ఆడుకునేలా, వృద్ధులు, మహిళలు సేదతీరేలా సకల వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి చేస్తున్న పార్కులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ముంబై జాతీయ రహదారి నుంచి గోకుల్ ప్లాట్స్ వరకు వసంతనగర్ రోడ్డును 60 ఫీట్ల రోడ్డు యథాతథంగా ఉండేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కృష్ణారావు కాలనీ ప్రజలకు హామీనిచ్చారు. రోడ్డు విస్తరణ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని.. ప్రజల కోరిక మేరకు రోడ్డు యథాతథంగా ఉంచి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. హోటళ్ల కారణంగా రోడ్లపైకి వస్తున్న మురుగు నీటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మురుగునీటి వ్యవస్థను బలోపేతం చేసి రోడ్లపైకి మురుగునీరు రాకుండా చూడాలని కోరారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వసంతనగర్ సొసైటీ అధ్యక్షుడు యెర్రా నాగేశ్వర్‌రావు, రాణాప్రతాప్, చంద్రారెడ్డి, కృష్ణమూర్తి, నాగిరెడ్డి, పద్మ, రజని, మురళీకృష్ణంరాజు, అనిల్‌వర్మ, నాంచారయ్య, సర్వయ్య, స్థానికులు శ్యామలరాజు, నాగప్రసాద్, గంగారావు, జీహెచ్ఎంసీ ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్ పర్యటనలో రెండవ రోజైన నేడు గోద్రాలోని పంచామృత్ డెయిరీలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించి, అంకితం చేసిన కేంద్ర హోం , సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, మే 30:పిడిసి బ్యాంక్ ప్రధాన కార్యాలయం కొత్త భవనం, 3 మొబైల్ ఎటిఎమ్ వ్యాన్ లు, గంటకు 30 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన ఆక్సిజన్ ప్లాంట్, మాలేగావ్ (మహారాష్ట్ర) వద్ద పంచామృత్ బట్టర్ కోల్డ్ స్టోరేజీ డైరీ ప్లాంట్ ను అంకితం చేసి, ఉజ్జయిన్ (మధ్యప్రదేశ్) వద్ద డైరీ ప్లాంట్ కు శంకుస్థాపన చేసిన శ్రీ అమిత్ షాకొన్నేళ్ళుగా దేశం నలుమూలల నుండి సహకార ఉద్యమంతో సంబంధం ఉన్న ప్రజలు గత ప్రభుత్వాల నుండి సహాయం కోరుతూనే ఉన్నా వారు ఏమీ చేయలేదు: సహకార ఉద్యమానికి, ఒక సంవత్సరం క్రితం మొదటిసారిగా, కేంద్రంలో సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం ద్వారా, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రాధాన్యత ఇచ్చి, బడ్జెట్ ను ఏడు రెట్లు పెంచారు;

అమూల్ అనే పేరు వినిపించినప్పుడల్లా ప్రతిసారీ ప్రజలు ముగ్ధులవుతారు: రూ.60 వేల కోట్ల టర్నోవర్ కలిగిన ఇంత పెద్ద సహకార ఉద్యమాన్ని ఊహించడం కష్టం.

శ్రీ మోదీ ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించారు: గో సంరక్షణ , ప్రోత్సాహం కోసం ఎంతో కృషి చేశారు

గుజరాత్ పర్యటన లో ఉన్న కేంద్ర హోం , సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా రెండవ రోజు ఆదివారం నాడు గోద్రా లోని పంచామృత్ డెయిరీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, ప్రజలకు అంకితం చేశారు.

పిడిసి బ్యాంక్ ప్రధాన కార్యాలయం కొత్త భవనం, 3 మొబైల్ ఎటిఎమ్ వ్యాన్ లు, గంటకు 30 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన ఆక్సిజన్ ప్లాంట్, మాలేగావ్ (మహారాష్ట్ర) వద్ద పంచామృత్ బట్టర్ కోల్డ్ స్టోరేజీ డైరీ ప్లాంట్ ను అంకితం చేసి, ఉజ్జయిన్ (మధ్యప్రదేశ్) వద్ద డైరీ ప్లాంట్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి

నేడు పంచమహల్, మహిసాగర్ ,దాహోద్ జిల్లాలలోని 1,598 పాల మార్కెట్లు 73 వేల లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తూ బలమైన యూనియన్ గా మన ముందు ఉన్నాయి. 18 లక్షల లీటర్ల పాలు, రూ.300 కోట్ల టర్నోవర్ సాధించడం ఎంతో భారీ విజయం

సహకార ఉద్యమంతో సంబంధం ఉన్న దేశం నలుమూలల నుండి ప్రజలు సహకార ఉద్యమానికి అవసరమైన సహాయాన్ని పొందాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని, దీని కోసం ప్రజలు గత ప్రభుత్వాల నుండి డిమాండ్ చేస్తూనే ఉన్నారని, వారు ఏమీ చేయలేదని కేంద్ర సహకార మంత్రి అన్నారు. ఈరోజు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, సహకార

దీనితో పాటు ప్రధాన మంత్రి సహకార సంఘాల బడ్జెట్ ను ఏడు రెట్లు పెంచారు. ఇది కాకుండా, సహకార చక్కెర మిల్లులకు చక్కెర ధర పెరగడం వల్ల ప్రయోజనం పొందడానికి,ప్రధాన మంత్రి దానిపై పన్ను తొలగించారు. అన్ని సహకార సంస్థల పై మ్యాట్ (మ్యాట్) టాక్స్ 18 శాతంగా ఉండ గా, శ్రీ మోదీ సహకార సంస్థల ప్రయోజనాల కోసం కంపెనీలతో సమానంగా దానిని తగ్గించారు. శ్రీ మోదీ సర్ ఛార్జీని 12 నుంచి 7 శాతానికి తగ్గించారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మండీలను నేరుగా నాబార్డుతో అనుసంధానించే కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందకోసం రూ. 6,500 కోట్లు ఖర్చు చేయనుంది.

"అమూల్ గురించి ఎప్పుడు మాట్లాడినా దేశ విదేశాల ప్రజల కళ్లు మెరుస్తుంటాయి అని శ్రీ అమిత్ షా అన్నారు.60 వేల కోట్ల టర్నోవర్ తో భారీ సహకార ఉద్యమాన్ని ఊహించడం కష్టం. సహకార శాఖ మంత్రి గా నేను చెబుతున్నాను. నరేంద్ర మోదీ సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. వచ్చే ఐదు సంవత్సరాలలో శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో సహకార రంగంలో ఒక పెద్ద విప్లవం ఉంటుంది" అని శ్రీ అమిత్ షా అన్నారు. అనేక కొత్త ప్రాంతాలను జోడించడం, వారి డేటాబేస్ ను తయారు చేయడం, దాని కోసం శిక్షణను ఏర్పాటు చేయడం గురించి చర్చ జరుగుతోంది. పి ఎ సి ఎస్ ల సంఖ్యను మూడింతలు చేయడానికి చట్టపరమైన సంస్కరణల గురించి కూడా మేము ఆలోచిస్తున్నాము అని చెప్పారు.

కేంద్ర హోం ,సహకార శాఖల మంత్రి ఇంకా తమ ప్రసంగం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించారని, గోవుల సంరక్షణ కు, ప్రోత్సహించడానికి కృషి చేశారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో సేంద్రియ ఉత్పత్తుల ధరలు పెరగడమే కాకుండా ఉత్పత్తి కూడా పెరుగుతుంది.ఇటీవల, అమూల్ సహజ వ్యవసాయం నుండి ఉత్పత్తి చేయబడిన సేంద్రీయ గోధుమ పిండిని మార్కెట్లోకి ప్రవేశపెట్టింది దీని తరువాత కూరగాయలు ఉంటాయి. ఏడాదిలోగా 100కు పైగా జిల్లాల్లో ప్రయోగశాలలు ఏర్పాటు చేసి భూమి, సేంద్రియ ఉత్పత్తుల నాణ్యతను ధృవీకరించాలని అమూల్ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా మన స్వదేశీ ఆవులు, గేదెలనుకేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఓబీసీ కులాల కోసం అనేక సంస్కరణలుచేపట్టిందని శ్రీ షా అన్నారు. "శ్రీ నరేంద్ర మోదీ వెనుకబడిన తరగతుల కమిషన్ కు రాజ్యాంగ గుర్తింపు ఇచ్చారు. ఓబీసీలకు మెడికల్ సీట్లలో కేంద్ర కోటాలో రిజర్వేషన్లు లేవు. ఇప్పుడు కల్పించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వెనుకబ డ్రీడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీ ప్రజలకు ఇళ్లు, వంటగ్యాస్, విద్యుత్తు, మరుగుదొడ్లు, ఆరోగ్య బీమా వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా గరిష్టంగా ఐదు లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరింది" అని శ్రీ అమిత్ శా పేర్కొన్నారు.

అంతర్గత నౌకాశ్రయ సౌకర్యాలను మరింత లోతుగా మరియు ఆప్టిమైజేషన్ చేయడానికి రూ.3,004.63 కోట్ల అంచనా వ్యయంతో పారాదీప్ పోర్ట్ ప్రాజెక్ట్ అభివృద్ధి

న్యూఢిల్లీ, మే 30:ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆర్థికంగా, సామాజికంగా మరియు పర్యావరణపరంగా స్థిరమైన మరియు ఆచరణాత్మకంగా బట్వాడా చేయగల పెట్టుబడి పెట్టదగిన ప్రాజెక్టులతో పాటు దీర్ఘకాలికంగా వ్యూహాత్మక మౌలిక సదుపాయాల ప్రణాళికపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా బలమైన సంకల్పం మరియు నాయకత్వాన్ని ఆధారం చేయడం ద్వారా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని లక్ష్యంగా చేసుకుంది. పారాదీప్ పోర్ట్‌లో క్యాపిటల్ ఇంటెన్సివ్ ప్రాజెక్ట్ ఆ దూరదృష్టితో కూడిన కార్యక్రమాలలో ఒకటి. ఇది ఓడరేవును ప్రపంచ స్థాయి ఆధునిక ఓడరేవుగా మారుస్తుంది. ఇది క్యాప్సైజ్ నౌకను నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. తూర్పు రాష్ట్రాల అభివృద్ధిపై ప్రధాని దృష్టి సారిస్తుండటంతో భవిష్యత్ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు.

పారాదీప్ పోర్ట్‌లో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో నిర్మించడం, నిర్వహించడం మరియు బదిలీ చేయడం (బిఓటీ) ఆధారంగా వెస్ట్రన్ డాక్‌ను అభివృద్ధి చేస్తారు. అదేవిధంగా అంతర్గత నౌకాశ్రయ సౌకర్యాలను మరింత అభివృద్ధి చేయడం మరియు ఆప్టిమైజేషన్ చేయడం ఈ ప్రాజెక్ట్‌లో ఉంటుంది. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.3,004.63 కోట్లు. ఇందులో బిఓటీ ప్రాతిపదికన కొత్త వెస్ట్రన్ డాక్‌ను అభివృద్ధి చేయడం మరియు ఎంపిక చేసిన రాయితీదారు ద్వారా వరుసగా రూ. 2,040 కోట్లు మరియు రూ. 352.13 కోట్ల వ్యయంతో మూలధన డ్రెడ్జింగ్; మరియు పారాదీప్ పోర్ట్ యొక్క పెట్టుబడి సాధారణ మద్దతు ప్రాజెక్ట్ మౌలిక సదుపాయాలను అందించడానికి రూ. 612.50 కోట్ల వరకు ఉంది.కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ పారాదీప్ ఓడరేవు మెగా పోర్ట్‌గా మారడానికి ఈ ప్రాజెక్ట్ ఒక మైలురాయి అని అన్నారు. ఇది తూర్పు రాష్ట్రాల అభివృద్ధికి ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఉందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ కేప్ సైజ్ నౌకలను నిర్వహించడంలో పోర్ట్ సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని, పోర్ట్ సామర్థ్యం 25 ఎంఎంటిపిఏకి అదనంగా దోహదపడుతుందని మరియు ఓడరేవు సామర్థ్యంలో మెరుగుదల, మెరుగైన కార్గో హ్యాండ్లింగ్, వాణిజ్యం పెంపు, ఉపాధి కల్పన మరియు సహ సామాజిక-ఆర్థిక వృద్ధికి దారి తీస్తుందని మంత్రి చెప్పారు.

ఈ ప్రాజెక్ట్ ఓడరేవులో రద్దీని తగ్గించడంతో పాటు బొగ్గు దిగుమతులను చౌకగా చేసే సముద్ర రవాణాను పెంపొందిస్తుంది. ఉపాధి అవకాశాల కల్పనకు దారితీసే పోర్ట్‌లోని లోతట్టు ప్రాంతాలలో పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంచుతుంది. ప్రాజెక్ట్ తర్వాత 18 మీటర్ల డ్రాఫ్ట్ అవసరమయ్యే భారీ నౌకలను పోర్ట్ సులభంగా నిర్వహించగలదు. దాంతో లాజిస్టిక్స్ ఖర్చు తగ్గుతుంది మరియు ప్రస్తుత ప్రపంచ పోటీ వాతావరణంలో ఎగ్జిమ్ వాణిజ్యాన్ని పెంచుతుంది.

1966లో ఇనుప ఖనిజం ఎగుమతి కోసం మోనో కమోడిటీ పోర్ట్‌గా పారాదీప్ పోర్ట్ అథారిటీ ప్రారంభించబడింది. గత 54 సంవత్సరాలలో, ఇనుప ఖనిజం, క్రోమ్ ఖనిజం, అల్యూమినియం కడ్డీలు, బొగ్గు, పిఓఎల్, ఎరువుల ముడి పదార్థాలు, లైమ్ స్టోన్, క్లింకర్, ఫినిష్డ్ స్టీల్ ఉత్పత్తులు, కంటైనర్లు మొదలైన అనేక రకాల ఎగ్జిమ్ కార్గోను నిర్వహించడానికి పోర్ట్ రూపాంతరం చెందింది. పారదీప్ పోర్ట్ అథారిటీ (కన్సెషనింగ్ అథారిటీ) 25 ఎంటిపిఏ (సంవత్సరానికి రెండు దశల్లో సంవత్సరానికి మిలియన్ టన్నులు) అంతిమ సామర్థ్యంతో ఎంచుకున్న బిఓటీ రాయితీదారు ద్వారా కేప్ సైజు నౌకలను నిర్వహించడానికి వీలుగా బ్రేక్‌వాటర్ పొడిగింపు ఉ ఇతర అనుబంధ పనుల వంటి సాధారణ సహాయక ప్రాజెక్ట్ మౌలిక సదుపాయాలను అందిస్తుంది.

ఈ ప్రాజెక్ట్ పారాదీప్ పోర్ట్ సమీప ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో ఉక్కు కర్మాగారాల ఏర్పాటును పరిగణనలోకి తీసుకుని గ్రాన్యులేటెడ్ స్లాగ్ ఉ ఫినిష్డ్ స్టీల్ ఉత్పత్తుల ఎగుమతితో పాటు బొగ్గు ఉ సున్నపురాయి దిగుమతుల అవసరాన్ని తీరుస్తుంది.

20 గ్రామాల ప్రజానీకనీ రాకపోకల కష్టాలకు ఇక చెక్.. రైల్వే ఓవర్ ఫుట్ పాత్ వంతె ప్రారంభం

దేశంలో స్టెయిన్లెస్ స్టీల్ తో నిర్మించిన రెండవ వారిధి త్వరలో పట్టాలెక్కిన ఉన్న పలాస - విశాఖపట్నం డిఎనీయు పాసెంజర్ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

అమరావతి, మే 30: సుదీర్ఘ చరిత్ర ఉన్న ఆముదాలవలస రైల్వే స్టేషన్ (శ్రీకాకుళం రైల్ రోడ్)ను ఆధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు స్థానిక శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం తెలిపారు. ఆంధ్ర ? ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల ప్రజానీకానికి రైల్వే కనెక్టివిటీగా ఉంటూ, సుదీర్ఘ కాలంగా సేవలు అనీదినీచినీదన్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న రైల్వే స్టేషన్ కు, అన్ని వసతులు ప్రాధాన్యత క్రమంలో సమకూర్చి, సర్వాంగ సుందరంగా రూపుదిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం రైల్వే స్టేషన్ లో నూతనంగా నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను స్పీకర్ తమ్మినేని, ఎంపీ రామ్మోహన నాయుడు ప్రారంభించారు. స్టెయిన్లెస్ స్టీల్ తో నిర్మించిన ఈ బ్రిడ్జ్ దేశంలోనే రెండవది కావడం విశేషమన్నారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి, వారధిని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకు వచ్చేలా కృషి చేసిన తూర్పు తీర రైల్వే డీఆర్ఎం అనూప్ కుమార్ శతపతి, సిబ్బందిని స్పీకర్ అభినందించారు. శ్రీకాకుళం జిల్లాలో గల ఆముదాలవలస రైల్వే స్టేషన్ పురాతనమైందని, అటువంటి రైల్వే స్టేషనుకు మహర్ధశ పట్టేలా సంబంధిత శాఖ అధికారులు సేవలను విస్తరించేలా చొరవ చూపడం అభినందనీయమన్నారు. ఆముదాల

నకిలీ విత్తనాలకు దూరంగా సరైన విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించడానికి వ్యవసాయ ప్రాంతాల్లో ప్రచారం పై ప్రత్యేక దృష్టి

న్యూఢిల్లీ, మే 30:కొత్తగా ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ అడ్వైజరీ గ్రూప్‌తో కేంద్ర జౌళి, వాణిజ్యం , పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు , ఆహారంశ్రీ-ప్రజాపంపిణీ శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ముంబైలోని ఐ ఎం సి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో నిన్న ఇంటరాక్టివ్ సమావేశాన్ని నిర్వహించారు. జౌళి శాఖ కార్యదర్శి శ్రీ ఉపేంద్ర ప్రసాద్ సింగ్ టెక్స్‌టైల్ అడ్వైజరీ గ్రూప్‌తో చర్చలు ప్రారంభించారు, ఇందులో కేంద్ర జౌళి , వ్యవసాయం -రైతు సంక్షేమం, వాణిజ్య మంత్రిత్వ శాఖలు, , పరిశోధన -అభివృద్ధి , కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లకు చెందిన సీనియర్ అధికారులు వాటాదారులు పాల్గొన్నారు. సమావేశంలో జరిగిన సంప్రదింపులకు లీడ్ అసోసియేషన్‌ల నుంచి ప్రతినిధులు , నిపుణుల తో టెక్స్‌టైల్ విలువ గొలుసు మొత్తం ప్రాతినిధ్యం వహించింది.

17.05.2022 న న్యూఢిల్లీలో జరిగిన వాటాదారుల సంప్రదింపుల సమావేశంలో శ్రీ గోయల్ ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాటు అయిన ఈ టెక్స్ టైల్ అడ్వైజరీ గ్రూప్ సమావేశానికి టెక్స్ టైల్ అడ్వైజరీ గ్రూప్ ఛైర్మన్ , ప్రత్తి కి సంబంధించిన సీనియర్ ప్రముఖుడు శ్రీ సురేష్ కోటక్ అధ్యక్షత వహించారు. విత్తడానికి, ప్రత్యేకించి కొత్త ప్రారంభ పరిపక్వత కలిగిన వంగడాలను నాటడానికి విత్తన లభ్యతను నిర్ధారించాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా నొక్కి చెప్పారు ప్రస్తుత స్తబ్దత నుండి భారతీయ పత్తి ఉత్పాదకతను పెంచడానికి విత్తన వ్యవస్థను పునరుద్ధరించాల్సిన అవసరాన్ని కూడా ఆయన నొక్కిచెప్పారు.

దేశీయంగా , ఇతర దేశాల నుండి దేశీయంగా మరియు ఇతర దేశాల నుండి స్టాక్ అవకాశాలకు సంబంధించి పత్తి లభ్యతను పెంపొందించడానికి సాధ్యమయ్యే విధానాలను ఆయన వివరించారు. ఇప్పుడు పత్తి లభ్యత స్థితిని గుర్తించి నందున అంతర్జాతీయంగా మూడు వనరుల నుండి సకాలంలో షిప్పింగ్ జరిగేలా చూడటానికి లాజిస్టిక్స్ కు సహాయపడాలని అభ్యర్థించారు.

పత్తి ఉత్పత్తి ,వినియోగానికి సంబంధించిన కమిటీ అంచనాల ప్రకారం, క్యారీ ఓవర్/క్లోజింగ్ స్టాక్ 41.27 లక్షల బేళ్లు అని, ఇది 12.66% స్టాక్‌ను ఉపయోగించేందుకు నిష్పత్తి , 45 రోజుల వినియోగానికి స్టాక్‌తో సమానమని ఆయన చెప్పారు. పత్తి ఆర్థిక వ్యవస్థ కోసం "నేను ఎందుకంటే మనం" అనే సూత్రంపై ఆలోచించడం , కలిసి పని చేయడం అవసరమని స్పష్టం చేశారు.

ఉత్పాదకత సమస్యలను పరిశీలించడానికి, ఇండియన్ సొసైటీ ఫర్ కాటన్ ఇంప్రూవ్‌మెంట్ ప్రెసిడెంట్ శ్రీ సి.డి. మయీ, పత్తి పంటను గులాబీ రంగు పురుగు (పింక్ బోల్ వార్మ్) దాడి నుండి రక్షించడానికి ఆధునిక పి బి నాట్ సాంకేతికతతో సహా పత్తి వ్యవసాయ-ఆర్థిక వ్యవస్థలోని వివిధ అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు.

శ్రీ వికాస్ పాటిల్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ అండ్ ట్రైనింగ్, కమిషనరేట్ ఆఫ్ అగ్రికల్చర్, మహారాష్ట్ర మాట్లాడుతూ, పత్తిలో ఉత్పాదకత పెంపుదల, విలువ గొలుసు అభివృద్ధి , పింక్ బోల్‌వార్మ్ నివారణ- నిర్వహణకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవలను వివరించారు.

ఉత్పాదకతపై ప్రభావం చూపే కారకాల నియంత్రణను సమయానుకూలంగా ప్రాజెక్ట్ పద్ధతిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని, పరిశ్రమ స్వీయ నియంత్రణ పద్ధతిలో పాల్గొనాలని కేంద్ర మంత్రి శ్రీ గోయల్ సూచించారు. జిన్నింగ్ విభాగం బాధ్యత తీసుకుని రైతుల పొలాల్లోని పత్తి పంటకు జిన్నరీలు, నూనె తీసే యూనిట్ల నుండి పింక్ బోల్‌వార్మ్ తెగులు దాడిని పర్యవేక్షించడానికి , వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి ఫెరోమోన్ ట్రాప్ టెక్నాలజీని తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల కృషితో పాటు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ విస్తృత నెట్‌వర్క్ ద్వారా ఫెరోమోన్ ట్రాప్ టెక్నాలజీని తప్పనిసరిగా వినియోగించుకునేలా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. జిన్నింగ్ సామర్థ్యం , అవుట్‌టర్న్‌ను మెరుగుపరచడానికి పరిశ్రమలను అభివృద్ధి చేయాలని కూడా మంత్రి కోరారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ,కాటన్ టెక్స్‌టైల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ సహకారంతో పత్తి పంటను గులాబీ రంగు పురుగుల దాడి నుండి రక్షించాల్సిన అవసరాన్ని శ్రీ గోయల్ నొక్కి చెప్పారు.

విధాన నిర్ణయం, వాణిజ్య సౌలభ్యం, ట్రేసబిలిటీ మొదలైన వాటి కోసం విలువ గొలుసు అంతటా గణాంకాల కచ్చితత్వం అవసరాన్ని ప్రస్తావిస్తూ, కాటన్

అసోసియేషన్ , జిన్నర్స్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్ టైల్ ఇండస్ట్రీ , దక్షిణ భారత దేశం మిల్స్ అసోసియేషన్ నుంచి సమాచారం తో ఒక పోర్టల్ ను రూపొందించాలని శ్రీ గోయల్ ఆదేశించారు. ఈ పోర్టల్ స్వీయ-అనుకూలత మోడ్‌లో పని చేయాలని అన్నారు..ఒప్పించడం , స్వీయ-అనుకూలత ఫలితాలను ఇవ్వకపోతే, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వంటి వ్యవస్థల్లో 'నిరుత్సాహకాలను' నిర్మించవచ్చు, అటువంటి డిఫాల్టర్ తో ఎలాంటి లావాదేవీలు చేయకూడదు. ఏవైనా ప్రభుత్వ ప్రయోజనాలు శ్రీవివరాలను సబ్మిట్ చేయడానికి లింక్ చేయబడతాయి.ప్రదానం గా ప్రస్తుత సీజన్ కు విత్తన నాణ్యత సమస్య పరిష్కార కార్యాచరణ పై సమగ్రంగా చర్చించారు.దేశీయ అవసరాలను తీర్చడానికి తగినంత పరిమాణంలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సీడ్స్ జాయింట్ సెక్రటరీ తెలియజేశారు. సరైన, తప్పు రకాల విత్తనాలను పరిశ్రమ గుర్తించాలని సమావేశం అభిప్రాయపడింది. నకిలీ విత్తనాల విక్రయాలను నియంత్రించేందుకు వ్యవసాయ ప్రాంతాల్లో ప్రచారం చేయాలని శ్రీ గోయల్ ఉద్ఘాటించారు.దిగుమతి ద్వారా స్వల్పకాలికంగా పెంచే విధానాలనుశ్రీ జౌళి శాఖ కార్యదర్శి శ్రీ ఉపేంద్ర ప్రసాద్ సింగ్ ప్రస్తావిస్తూ, కొన్ని ప్రదేశాల నుండి దిగుమతి చేసుకోవడానికి వీలుగా విధానపరమైన అవసరాల కోసం వ్యవసాయం -రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖను సంప్రదించాలని పరిశ్రమకు సలహా ఇచ్చారు.31.12.2022 వరకు దిగుమతి సుంకాన్ని పొడిగించడానికి సంబంధించి, ఈ విషయాన్ని త్వరగా ఖరారు చేయాలని శ్రీ గోయల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హెచ్ డి పి ఇ/ దాని రంగుల్లోని ప్యాకేజింగ్ మెటీరియల్ పై ఇన్ పుట్ లను కెమికల్- ఫెర్టిలైజర్స్ మంత్రిత్వ శాఖతో సులభతరం చేయాల్సి ఉంటుంది.ఈ సమావేశాన్ని టెక్స్ టైల్ కమిషనర్ , కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా సమన్వయం చేశాయి.

తుంగభద్ర నదిలో పడి ఎద్దు మృతి

అమరావతి, మే 30: మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో సోమవారం తుంగభద్ర నదిలో పడి ఎద్దు మృతి చెందింది. వివరాలు గ్రామానికి చెందిన రైతు కోడుమూరు బీమాకు చెందిన ఎద్దులను, బండితో కలసి ఆయన కుమారుడు చరణ్ వాటికి దాహం తీర్చడానికి చెంతనే ఉన్న తుంగభద్ర నదిలోకి తీసుకెళ్లారు. ప్రమాదవశాత్తు ఎద్దులు బండి లోతుకు వెళ్ళడంతో చరణ్ సాహసం చేసి ఒక ఎద్దు జతుకులు విడదీసి కాపాడడం జరిగింది. మరో ఎద్దు మృతి చెందింది. దాదాపు అరవై వేల రూపాయల విలువ చేసే ఎద్దు మృతి చెందడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఎద్దును వెలికి తీసి పూడ్చి పెట్టారు.



పూణెలోని విమాన్ నగర్‌లో తక్షశిల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, మే 30:కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ శనివారం సాయంత్రం విమాన నగర్‌లో పూణె మున్సిపల్ కార్పొరేషన్ (పిఎంసి) నిర్మించిన తక్షశిల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అట్టడుగు స్థాయిలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల ద్వారా క్రీడా సౌకర్యాలకు నిధులు ఇవ్వాలని ఈ మేరకు పూణేలోని కార్పొరేట్‌లు ముందుకు రావాలని శ్రీఠాకూర్ విజ్ఞప్తి చేశారు.

క్రీడలు మరియు ఫిట్‌నెస్‌లో పాల్గొనాలని యువకులకు పిలుపునిచ్చారు. "ఖేలోగే తో ఖిలోగే!" అనే ప్రధాని నరేంద్ర మోదీ మాటలను గుర్తుచేసుకున్న మంత్రి "క్రీడలు పట్టుదలను నేర్పుతాయి, ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి'' అని చెప్పారు. భారతదేశంలోనే ఊబకాయులు ఎక్కువగా ఉన్నారని, నిశ్చల జీవనశైలి ప్రజలను మార్చిందని, అందుకే ప్రతి ఒక్కరికీ ఫిట్‌నెస్ ముఖ్యమని ఆయన అన్నారు.

ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఈ ప్రాంత యువకులు, సామాన్యుల కోసం నిర్మించామని, ఏసీ గదుల్లోంచి బయటకు వచ్చి.. ఇక్కడ అరగంట పాటు ఆటలు ప్రాక్టీస్ చేయాలని.. అప్పుడే ఫిట్‌గా తయారవుతారని మంత్రి చెప్పారు. క్రీడల పట్ల ఇష్టం పెంచుకుంటే ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆస్పత్రి చికిత్స బిల్లులు తగ్గుతాయని మంత్రి చెప్పారు.దేశంలో క్రీడా సంస్కృతిని పెంపొందించడం గురించి శ్రీ ఠాకూర్ మాట్లాడుతూ, "మన పిల్లలకు ఆడటానికి అవకాశం వచ్చినప్పుడు వారు క్రీడల పట్ల అభిరుచిని పెంచుకుంటారు. అప్పుడు వారు దేశ మరియు విదేశాలలో మ్యాచ్‌లు గెలవడానికి తమంతట తాముగా ముందుకు వెళతారు. . స్పోర్టింగ్ టోర్నమెంట్ అనేది నరుల పోరు అని, ఇది మనిషి మానసికంగా ఎంత దృఢంగా ఉంటుందో తెలియజేస్తుందని అన్నారు.

ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, దేశవ్యాప్తంగా అట్టడుగు స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు రాష్ట్రాలతో కేంద్రం చాలా సన్నిహితంగా పనిచేస్తోందని శ్రీ ఠాకూర్ పేర్కొన్నారు. గతంలో 1,200 కోట్ల రూపాయలతో ఉన్న క్రీడల బడ్జెట్‌ను 3,000 కోట్ల రూపాయలకు పెంచామని, తద్వారా క్రీడాకారులకు ఎక్కువ నిధులు వెచ్చించామని చెప్పారు.

వీటితో పాటు టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టీఓపిఎస్) కింద ఎలైట్ అథ్లెట్ల విదేశీ శిక్షణకు భారత ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని ఇందులో వారి వసతి, పోషకాహారం, పరికరాలు, విదేశాలలో అంతర్జాతీయ పోటీలు ఉంటాయన్నారు. అలాగే నెలవారీ ప్రతి అథ్లెట్‌కు రూ. 50,000/- అందిస్తున్నట్టు చెప్పారు. "ఇప్పుడు ఆటగాళ్లు కేవలం వారి ఆటపైనే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని ఇక దేని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అందుకే వారు కష్టపడుతున్నారని మరియు దేశం కోసం పతకాలు సాధిస్తున్నారు" అని మంత్రి తెలిపారు.

అంతకుముందు రోజు, కేంద్ర మంత్రి పూణెలోని ప్రసిద్ధ గుల్వాచి తాలిమ్ అఖాడాను సందర్శించారు. అక్కడ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) కేంద్రాన్ని ప్రారంభించారు. మరియు శిక్షణ పొందిన రెజ్లర్లతో సంభాషించారు. మహారాష్ట్రలో అత్యధిక సంఖ్యలో రెజ్లింగ్ అఖాడాలను సాయ్ స్వీకరించింది. ఈ సందర్భంగా శ్రీ ఠాకూర్ ధోల్-తాషా క్రీడాకారులకు జాతీయ స్థాయి గేమ్స్‌లో ఆడేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఎబిడిఎం) కోసం ఆన్‌లైన్ పబ్లిక్ డ్యాష్‌బోర్డును ప్రారంభించిన ఎన్‌హెచ్ఎ

న్యూఢిల్లీ, మే 30:ప్రధాన కార్యక్రమంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఎబిడిఎం) కోసం ఆన్‌లైన్ పబ్లిక్ డ్యాష్‌బోర్డును ఎన్‌హెచ్ఎ ప్రారంభించింది. పథకానికి సంబంధించిన పూర్తి సమాచారం ఈ డాష్‌బోర్డులో లభిస్తుంది. ఎబిడిఎం పబ్లిక్ డ్యాష్‌బోర్డ్ లో మిషన్ కింద కీలకమైన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఎబిహెచ్ఎ) సంబర్లు, ఆరోగ్య నిపుణులు (హెచ్‌పిఆర్) మరియు ఆరోగ్య సంరక్షణ (హెచ్ఎఫ్ఆర్) లాంటి అంశాలపై వివరణాత్మక సమాచారం లభిస్తుంది.

30 మే 2022 నాటికి ఆయుష్మాన్ భారత్ మిషన్ లో 22.1 కోట్ల ఎబిహెచ్ఎ ఖాతాలు (గతంలో ఆరోగ్య ఐడీ అని పిలువబడేది)ఉన్నాయని డ్యాష్‌బోర్డు వెల్లడించింది. మొత్తం 16.6 వేల మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులు హెచ్‌పిఆర్ లో నమోదు చేసుకున్నారు, 69.4 వేలకు పైగా ఆరోగ్య సౌకర్యాలు హెచ్ఎఫ్ఆర్ లో నమోదు చేయబడ్డాయి. 1.8 లక్షలకు పైగా వినియోగదారుల ఆరోగ్య రికార్డులు ఇప్పటికే అనుసంధానం అయ్యాయి. మరియు ఇటీవల పునరుద్ధరించబడిన ఎబిహెచ్ఎ యాప్ 5.1 లక్షల డౌన్‌లోడ్‌లను దాటింది.

సంబంధిత వర్గాలు ఎబిడిఎం పబ్లిక్ డాష్‌బోర్డ్‌ను సులభంగా ఎబిడిఎం వెబ్‌సైట్ నుంచి లేదా నేరుగా https://dashboard.abdm.gov.in/abdm/ ద్వారా చూడవచ్చు. డ్యాష్‌బోర్డ్ ఎబిహెచ్ఎ ఖాతాదారుల సంఖ్య, నమోదు చేసుకున్న డాక్టర్‌లు, నర్సులు మొదలైన ఆరోగ్య సంరక్షణ నిపుణుల సంఖ్య, ఎబిడిఎం తో అనుసంధానం అయిన డిజిటల్ ఆరోగ్య రికార్డ్‌లకు సంబంధించిన సమాచారాన్ని ఎబిడిఎం స్వీకరిస్తుంది. డ్యాష్‌బోర్డ్‌లో రోజువారీగా నమోదు చేయబడిన ఆసుపత్రులు, లేబొరేటరీలు మొదలైన ఆరోగ్య సౌకర్యాల సంఖ్య సంబంధించి వివరాలు కూడా ఉన్నాయి. అలాగే, ఎబిహెచ్ఎ భాగస్వామ్య వర్గాలకు సంబంధించిన మరియు అనుసంధానం చేయబడిన డిజిటల్ హెల్త్ రికార్డ్‌లు నిజ సమయంలో డ్యాష్‌బోర్డ్‌లో అందుబాటులో ఉంచబడ్డాయి. నిర్దిష్ట ప్రాంతాలలో పథకం పురోగతిపై నవీకరణలను అందించే అనేక కీలక భాగాలుగా ఈ సమాచారం మరింతగా విభజించబడింది.

పబ్లిక్ డ్యాష్‌బోర్డు కు సంబంధించిన వివరాలను జాతీయ ఆరోగ్య మిషన్ సీఈఓ డాక్టర్ ఆర్.ఎస్.శర్మ వివరించారు. ' సులభంగా వివరాలు పొందడం , పారదర్శకత, సమ్మిళితత మరియు ఇంటర్-ఆపరేబిలిటీ సూత్రాలపై డ్యాష్‌బోర్డు ను అభివృద్ధి చేయడం జరిగింది. సంబంధిత వర్గాలు పథకానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తాజాగా పొందే విధంగా పబ్లిక్ డొమైన్‌లో పొందవచ్చు. , ఇది పథకం అమలుతో సంబంధం ఉన్నవారందరి సమాచారం పారదర్శక పద్ధతిలో సమాచారాన్ని గోప్యత కల్పిస్తూ అందుబాటులోకి తెస్తుంది. వివిధ భాగస్వాములకు చెందిన ఎబిహెచ్ఎ ఖాతాల సంఖ్యకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని, వర్గాలవారీగా అనుసంధానం చేయబడిన ఆరోగ్య రికార్డులకు సంబంధించిన వివరాలను కూడా పొందుపరచడం జరిగింది. దీనితో పథకం సాధించిన పురోగతిపై స్పష్టమైన అవగాహన కలుగుతుంది" అని డాక్టర్ శర్మ వివరించారు.

జాతీయ, రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంత స్థాయిలో ఎబిహెచ్ఎ ఖాతాల సంఖ్య పారదర్శక విధానంలో డ్యాష్‌బోర్డ్ అందిస్తుంది. లింగం మరియు వయస్సు ఆధారంగా ఖాతాలు మరింత విభజించబడ్డాయి. ఎబిహెచ్ఎ నంబర్ జనరేషన్ సదుపాయం కో విన్,పీఎం జె , ఆరోగ్య సేతు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,ఇ-సుశ్రుత్ రైల్వే హాస్పిటల్ మొదలైన అనేక ప్రసిద్ధ డిజిటల్ హెల్త్ అప్లికేషన్‌ల ద్వారా కూడా ఎబిహెచ్ఎ ఖాతా పొందే సౌకర్యం అందుబాటులో ఉంది. ప్రతి భాగస్వామి పనితీరును మరియు ప్రతి భాగస్వామ్య యాప్ ద్వారా లింక్ చేయబడిన ఆరోగ్య రికార్డుల సంఖ్యను కూడా డ్యాష్‌బోర్డు ప్రదర్శిస్తుంది.

ఆరోగ్య సౌకర్యాల నమోదు కోసం యాజమాన్యం (ప్రభుత్వ లేదా ప్రైవేటు), వైద్య వ్యవస్థ (ఆధునిక వైద్యం - అల్లోపతి, ఆయుర్వేదం, సోవా-రిగ్పా, ఫిజియోథెరపీ, యునాని, డెంటిస్ట్రీ, సిద్ధ, హోమియోపతి మొదలైనవి) ఆధారంగా ఇన్ఫోగ్రాఫిక్స్ ఫార్మాట్‌లో డాష్‌బోర్డ్ సమాచారాన్ని ప్రదర్శిస్తుంది. అదేవిధంగా హెచ్‌పిఆర్ నమోదు కోసం ఎబిడిఎం డాష్‌బోర్డ్ రాష్ట్రాల వారీ సౌకర్యాలు. వారి ఉపాధి రకం - ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగం, వైద్య వ్యవస్థ మరియు దరఖాస్తులు స్వీకరించబడిన రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతం వారీగా సమాచారాన్ని డాష్‌బోర్డ్ చూపుతుంది.

ఎబిడిఎం పబ్లిక్ డాష్‌బోర్డ్‌లో అందుబాటులో ఉన్న వివరణాత్మక సమాచారంతో పాటు, ప్రధాన ఎబిడిఎం వెబ్‌సైట్ (https://abdm.gov.in/) అన్ని సంఖ్యలతో సంక్షిప్త పద్ధతిలో ఒక విభాగాన్ని కలిగి ఉంది. అలాగే, ఎబిడిఎం శాండ్‌బాక్స్ పోర్టల్ (https://sandbox.abdm.gov.in/applications/Integrators)లో డ్యాష్‌బోర్డ్ విభాగం ఉంది, ఇది ఇప్పటికే ఎబిడిఎం మరియు ఎబిడిఎం భాగస్వాములతో అనుసంధానించబడిన మరియు నమోదు చేయబడిన ఇంటిగ్రేటర్‌లు/ హెల్త్ టెక్ సర్వీస్ ప్రొవైడర్లు/ యాప్‌ల వివరాలను అందిస్తుంది.

పల్లె ప్రగతిని విజయవంతం చేయాలి : మంత్రి వేముల

కామారెడ్డి, మే 30: సీఎం కేసీఆర్ మేధో మథనం నుంచి పుట్టిందే పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిఅని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..పల్లెలు, పట్టణాలు బాగు చేసుకోవాడనికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఇట్లాంటి ఆదర్శవంతమైనా కార్యక్రమం లేదన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులకు సమానంగా గ్రామ, పట్టణాలకు నిధులు ఇస్తున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. పల్లెలకు ప్రభుత్వం ఇలా అదనపు నిధులు ఇస్తున్న ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు జూన్ 3 నుంచి 18 వరకు 4వ విడత పల్లె ప్రగతి,3వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఇందులో ప్రధాన భూమిక పోషించాలని మంత్రి సూచించారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో తెలంగాణలో ఈ ఏడాది వరకు 7.5 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. దేశంలో ఎక్కడా గ్రీనరీ ఇంతలా పెరగలేదన్నారు.

దేశంలో అటవీ విస్తీర్ణం పెంచడం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. కేవలం తెలంగాణలోనే రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంపు పై దృష్టి సారించిందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి,సంరక్షించే ప్రోత్సాహించాలన్నారు. అలాగే జూన్3వ తేదీ లోపు గత ఏడాది ప్రణాళికలో మిగిలిన పనులపై అవగాహన చేసుకుని వాటిపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, ఎమ్మెల్యే గణేష్ గుప్తా, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, కలెక్టర్ నారాయణ రెడ్డి ఉన్నారు.

పట్టుబట్టి ప్రభుత్వ కొలువులు సాధించాలి : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ మే 30 : పట్టుదలతో చదివి నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించాలని, ఇందుకోసం రాత్రిపగలూ తేడా లేకుండా చదవాలని ఎక్సైజ్ శాఖ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ఉద్యోగాల నియామకాలు చేసిన తరుణంలో ప్రతి నిరుద్యోగి తమకో ఉద్యోగం రావాలనే విధంగా కష్టపడి చదువుతున్నారని ఆయన తెలిపారు.

మహబూబ్ నగర్ ఎక్స్ పో ప్లాజాలో శాంతా నారాయణ గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గ్రూప్స్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులు వేలాది రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ కోసం హైదరాబాద్ వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి రావడంతోనే వారి కోసం ఉచిత కోచింగ్ సెంటర్, భోజన వసతి సౌకర్యాలు అందిస్తున్నామని వివరించారు.

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కోచింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలను కల్పిస్తామని తెలియజేశారు. అనంతరం వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కోచింగ్ అందుతున్న తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉద్యోగాలు సాధించాలని నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా దగ్గర జంక్షన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రధాన కూడళ్లలో జరగనున్న అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు.

బలవంతపు మతమార్పిడిపై బీజేపీ ఆరోపణలు అర్థరహితం : చిదంబరం

న్యూఢిల్లీ, మే 30: తమిళనాడులో బలవంతపు మత మార్పిడిపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని కాంగ్రెస్ సీనియర్ నేత పీ చిదంబరం తోసిపుచ్చారు. రాజ్యసభ సీటుకు నామినేషన్ దాఖలు చేసిన అనంతరం చిదంబరం సోమవారం విలేకరులతో మాట్లాడారు. తాను ఒకటో తరగతి నుంచి కాలేజ్ వరకూ క్

జర్మనీలో ఘనంగా మినీ మహానాడు సంబరాలు

హైదరాబాద్, మే 30:తెలుగు జాతి ముద్దుబిడ్డ, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామరావు శతజయంతి వేడుకలు జర్మనీ లోని ఫ్రాంక్ఫర్ట్ నగరంలో అట్టహాసంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ జర్మనీ ఆధ్వర్యంలో 2018 నుంచి నాలుగు సార్లు మినీ మహానాడు జరుగగా ఆదివారం నాడు 5వ మినీ మహానాడు అంగరంగ వైభవంగా మునుపెన్నడూ లేని విధంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా తెలుగుదేశం పార్టీ జర్మనీ కుటుంబ సభ్యులు నందమూరి తారకరాముడికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నీలిమ కుడితిపూడి గీసిన తారకరాముడి చిత్రపటం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జర్మనీ కుటుంబ సభ్యులు రాబోవు సంవత్సరంలో తెలుగుదేశం పార్టీకి వారు చేయబోయే కృషిని తీర్మానాల ద్వారా సభకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ ఎమ్మెల్యే, ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్ పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, టీ-టీడీపీ విభాగం తెలుగు మహిళ అధ్యక్షులు ప్రొఫెసర్ జ్యోత్స్నా తిరునగరి వర్చ్యువల్ మీటింగ్ ద్వారా హాజరై తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సహం నింపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ?. తెలుగుదేశం పార్టీ కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ జర్మనీ కుటుంబ సభ్యులతో పసుపు ప్రతిజ్ఞ చేపట్టారు.

ఘనంగా మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల, మే 30 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలో సోమవారం మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకట స్వామిఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలునిర్వహించారు. అనంతరంసాగరం వెంకట స్వామి మాట్లాడుతూ శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి పుట్టిన రోజులు శ్రీధర్ బాబు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాత సత్య లక్ష్మి, బీమ్ రాజ్ కనకరాజు, కని కరపు రాకేష్, కోయల్ కార్ మస్తాన్, నరేష్ దడీ మల్లేశం తదితరులు ఉన్నారు.

జూన్ 4న పాత బ్యాటరీస్, ట్యూబ్స్, టైర్లు, ఇంజన్ఆయిల్ వేలంపాట- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, మే 30 (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా తాడూర్ లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న పాత టైర్లు, ట్యూబ్స్, బ్యాటరీలు, ఇంజన్ఆయిల్ లను జూన్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల కొనుగోలుదారులు ఆధార్ కార్డు, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో హాజరుకావాలని సూచించారు. వేలంపాటలో పాల్గునే వారు ఆర్ఐ (ఇంటివో) ఫోన్ నెం. 9440394460 ను సప్రదించాలని పేర్కొన్నారు.

మే 31వ తేదీ నాడు శిమ్లాను, 'గరీబ్ కళ్యాణ్ సమ్మేళన్' లో పాల్గొననున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 30:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022 మే 31వ తేదీ నాడు హిమాచల్ ప్రదేశ్ లోని శిమ్ లా ను సందర్శించనున్నారు. ఇంచుమించు ఉదయం 11 గంటల కు, ప్రధాన మంత్రి 'గరీబ్ కళ్యాణ్ సమ్మేళన్' లో పాలుపంచుకొంటారు. ప్రధాన మంత్రి నాయకత్వం లో ప్రభుత్వాని కి ఎనిమిది సంవత్సరాలు పూర్తి అయినందుకు గుర్తు గా ఈ వినూత్నమైనటువంటి సార్వజనిక కార్యక్రమాన్ని దేశవ్యాప్తం గా రాష్ట్ర రాజధానుల లో, జిల్లా ముఖ్య పట్టణాల లో మరియు కృషి విజ్ఞాన కేంద్రాల లో నిర్వహించడం జరుగుతున్నది. ఈ సమ్మేళనం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల ను గురించి ప్రజల అభిప్రాయాల ను తెలుసుకొనేందుకు ప్రయత్నించడం లో భాగం గా దేశం అంతటా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజల తో ప్రత్యక్షం గా కలుసుకొనే అవకాశాన్ని కల్పిస్తోంది.

'గరీబ్ కళ్యాణ్ సమ్మేళన్' ఉదయం సుమారు 9 గంటల 45 నిమిషాల కు ఆరంభం అవుతుంది. దీనిలో ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, విధాన సభ సభ్యులు, ఇంకా ఇతర ఎన్నికైన ప్రజా పతినిధులు దేశం అంతటా తమ తమ స్థానాల లో ప్రజల తో నేరు గా మాట్లాడనున్నారు.

11 గంటల వేళ కు ప్రధాన మంత్రి ఈ కార్యక్రమం లో పాల్గొంటారు. రాష్ట్ర స్థాయి లో, స్థానిక స్థాయి లో వివిధ కార్యక్రమాల ను గురించి ప్రస్తావించడం ద్వారా సమ్మేళనాని కి జాతీయ స్థాయి ని సంతరించడం జరుగుతుంది. సమ్మేళనం సాగే క్రమం లో ప్రధాన మంత్రి భారత ప్రభుత్వం యొక్క తొమ్మొది మంత్రిత్వ శాఖలు/, విభాగాలకు చెందిన వివిధ కార్యక్రమాల లబ్ధిదారుల తో ముఖాముఖి మాట్లాడుతారు.

దేశవ్యాప్తం గా నిర్వహించే అరమరికలు లేనటువంటి ఈ సంవాదం యొక్క ఉద్దేశ్యం ప్రజల తో స్వతంత్రమైనటువంటి మరియు నిర్మొహమాటమైనటువంటి ప్రతిస్పందన ను రాబట్టుకోవడం, ప్రజల జీవనం లో సంక్షేమ పథకాల ప్రభావాన్ని అర్థం చేసుకోవడమూ, వివిధ ప్రభుత్వ కార్యక్రమాల ను కలిపివేయడం మరియు ఆయా కార్యక్రమాల ఫలితాలు అందరికీ అందుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడమూ ను. దేశ పౌరుల జీవన సౌలభ్యాన్ని మెరుగు పరచడం కోసం ప్రభుత్వ కార్యక్రమాల వ్యాప్తి ని మరియు పంపిణీ ని మరింత సమర్థం గా అమలు అయ్యేటట్లు చూడడం అన్నది దీని లోని ప్రయాస గా ఉంది.

ప్రధాన మంత్రి ఈ సందర్భం లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎమ్-కిసాన్) పథకం లో భాగం గా ఆర్థిక లబ్ధిఇ తాలూకు పదకొండో కిస్తీ ని కూడా విడుదల చేయనున్నారు. దీనితో 10 కోట్ల మంది కి పైగా లబ్ధిదారు రైతు కుటుంబాల కు దాదాపు గా 21,000 కోట్ల రూపాయల రాశి బదిలీ కి మార్గం సుగమం కానుంది. ఈ సందర్భం లో, ప్రధాన మంత్రి దేశవ్యాప్తం గా ఉన్నటువంటి (పిఎమ్-కిసాన్) లబ్ధిదారుల తో మాట్లాడనున్నారు.

దేశానికి అవసరమైన పంటలు తెలంగాణ రైతులు పండించాలి : మంత్రి నిరంజన్ రెడ్డి

కరీంనగర్ , మే 30: దేశానికి అవసరమైన పంటలు పండించే స్థాయికి తెలంగాణ రైతులు ఎదుగాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్ర వేత్తలు అందించే సలహాలు, సూచనలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని కోరారు.

సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వానాకాలం సాగుకు సంబంధించిన రెండు జిల్లాల వర్క్షాప్ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్కుమార్ తదితరులతో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో తెలంగాణను మించిన మొనగాడు లేడని, ఎవరైనా ఉన్నట్లు చూపితే తాము అనుసరిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర స్థాయిలో మార్కెటింగ్ అనాలసిస్, రీసెర్చ్ సెంటర్ను ఏర్పాటు చేశామని, ఈ సంస్థ ప్రపంచ స్థాయి లో పండుతున్న పంటలను విశ్లేషించి మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను ఆ తర్వాత సీజన్కు సిఫారసు చేస్తుందన్నారు. ఈ సంస్థలను అనుసరించి రైతులు పంటలు సాగు చేస్తే వ్యవసాయం మరింత లాభసాటిగా మారుతుందన్నారు.ప్రస్తుత సీజన్లో పత్తి, ఆయిల్ ఫాం, నూనె గింజల పంటలకు డిమాండ్ ఎక్కువ ఉందని, ఈ పంటలు సాగు చేస్తే లాభసాటిగా ఉంటుందని రైతులకు వివరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.వ్యవసాయం అంటే ఏమిటో తెలియని వ్యక్తి ప్రధాన మంత్రిగా ఉన్నారని, ఆయనకు ఏ ఒక్క విషయంపైనా అవగాహన లేదని విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అదనపు కార్యదర్శి రాజీవ్ గాంధి హన్మంతు, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మ్మెల్యే రసమయి బాలకిషన్, నాబ్స్కాప్ చైర్మన్ కొండూర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

మూడు దేశాల పర్యటనకు బయలుదేరిన ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, మే 30:గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు మూడు దేశాల పర్యటనకు సోమవారం బయలుదేరి వెళ్లారు. మే 30 నుంచి జూన్ 7 వరకు జరిగే ఈ పర్యటనలో ఉపరాష్ట్రపతి గెబోన్, సెనెగల్, కతార్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఉపరాష్ట్రపతితో పాటు కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్, పార్లమెంటు సభ్యులు శ్రీ సుశీల్ కుమార్ మోదీ (రాజ్యసభ), శ్రీ విజయ్ పాల్ సింగ్ తోమర్ (రాజ్యసభ), శ్రీ పి.రవీంద్రనాథ్ (లోక్సభ) కూడా ఉన్నారు. ఈ పర్యటనలో మూడు దేశాలతో కీలకమైన అంశాల్లో ద్వైపాక్షిక ఒప్పందాలు జరగనున్నాయి.

ఈ మూడు దేశాల్లో భారతదేశ ఉపరాష్ట్రపతి పర్యటించడం ఇదే ప్రథమం కాగా, గెబాన్, సెనెగల్ దేశాల్లో భారతదేశం ఉన్నతస్థాయి చర్చలు జరపడం కూడా ఇదే మొదటిసారి. ఉపరాష్ట్రపతి చేపట్టిన ఈ పర్యటన ద్వారా పశ్చిమ ఆఫ్రికా దేశాలతో భారతదేశ సంబంధాల్లో మరింత పురోగతి కనిపించనుంది.

కతార్ తో భారతదేశ ద్వైపాక్షిక సంబంధాలకు 50 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటన అనంతరం భారత్ - కతార్ దేశాల సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి.

మే 30 నుంచి జూన్ 1 వరకు గెబాన్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని శ్రీమతి రోస్ క్రిస్టెన్ ఒసుంకా రాపొండా, అధ్యక్షుడు శ్రీ అలీ బోంగో ఒండిబాతోపాటు ఇతర ఉన్నతాధికారులతో ఉపరాష్ట్రపతి చర్చలు జరపనున్నారు. అనంతరం గెబాన్ లోని భారత సంతతి పారిశ్రామిక వేత్తలతో, అక్కడి భారత సంతతి ప్రజలతో ఉపరాష్ట్రపతి సంభాషిస్తారు.జూన్ 1 నుంచి 3 వరకు సెనెగల్ పర్యటనలో భాగంగా ఆ దేశాధ్యక్షుడు శ్రీ మేకీ సాల్, సెనెగల్ నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ మౌస్తఫా నియాసీతోపాటు ఇతరులతో ఉపరాష్ట్రపతి చర్చలు జరపనున్నారు. భారత్-సెనెగల్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు 60 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక్కడ కూడా భారతీయ సంతతివారితోపాటు మన వ్యాపారవేత్తలతో సంభాషించనున్నారు.

జూన్ 4 నుంచి 7 వరకు జరగనున్న కతార్ పర్యటనలో భాగంగా కతార్ ఉపాధ్యక్షుడు శ్రీ షేక్ అబ్దుల్లా బిన్ హమాద్ అల్ థానీ తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అనంతరం కతార్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని పలువురు కతార్ ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తలతో సంభాషిస్తారు. పర్యటన ముగింపునకు ముందు కతార్ లోని భారతీయ సంతతి ప్రజలతో ఉపరాష్ట్రపతి మాట్లాడతారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో అయ్యోరిపల్లిలో రచ్చబండ

రాజన్న సిరిసిల్ల, మే 30 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ విలీన గ్రామమైన అయ్యోరూపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ వరంగల్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులపై గిట్టుబాటు రాహుల్ గాంధీ సభలో. ప్రకటించిన రైతు ధర ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. ఈ డిక్లరేషన్ తో రైతులను న్యాయం చేకూరు కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వరిజె మల్లేశం, తుమ్ మధు, కనికరపు రాకేష్, రాగానే ప్రతి ఒక్క రైతుకు గిట్టుబాటు ధర తోట లహరి, దురిశెట్టి అరుణ్ తేజ చారి, ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ గే0టాల ప్రకాష్, రైతులు ప్రజలు ఉన్నారు.

బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యుల సమావేశం

రాజన్న సిరిసిల్ల, మే 30 (నేటినిజం ప్రతినిధి): భారతీయ జనతాపార్టీ వేములవాడ అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో బూత్ కమిటీ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. దీనికి ఇంఛార్జిగా సిరిసిల్ల కౌన్సిలర్ గూడూరి భాస్కర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి బూత్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎర్రం నరసన్న, బిజెపి జిల్లా కార్యదర్శి బుర్ర శేఖర్ గౌడ్, ఎంపీటీసీ గాలి పెల్లి సువర్ణ స్వామి గౌడ్, వేములవాడ అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి కసర్ల అరుణ్ కుమార్, రుద్రవరం సింగిల్విండో డైరెక్టర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోనె భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు, యువ మోర్చా మండల అధ్యక్షులు నాంపల్లి అరవింద్, దళిత మోర్చా మండల అధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్, సంక పెల్లి బూత్ కమిటీ అధ్యక్షులు నాగుల సురేష్ గౌడ్, కిసాన్ మోర్చా మండల ప్రెసిడెంట్ కోరే అంజన్న, జక్కుల మధు, అనుపురం బూత్ కమిటీ అధ్యక్షులు కప్పుల అంజన్న, కూతురు బక్కయ్య, అసినిపర్తి అంజయ్య, గాలిపెల్లి శ్రీకాంత్, బత్తుల శ్రీనివాస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్నగర్, మే 30 : మన ఊరు- మన బడి కింద రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7 వేల కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా తీర్చిదిద్దుతున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని రామయ్య బౌలి పాఠశాలలో 27.87 లక్షల రూపాయలతో మన ఊరు మన బస్తి కింద చేపట్టనున్న పాఠశాల కిచెన్ సెడ్, టాయిలెట్, కాంపౌండ్ వాల్ ఆధునీకీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దేందుకు మన ఊరు- మన బడి కింద పనులు చేపట్టామన్నారు. 3 సంవత్సరాలలో ప్రతి పాఠశాలను బాగు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశమన ఆయన పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

గతంలో రామయ్య బౌలి ప్రాంతం చాలా వెనకబడి ఉండేదని ,శిల్పారామం,ట్యాంక్ బండ్ అభివృద్ధి వల్ల ఇప్పుడు అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మన ఊరు- మన బడి కింద చేపట్టే పనులు దుర్వినియోగం కాకూడదని, పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో ఉండాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మూడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కె.సి. నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహమాన్, ఆర్డీఓ అనిల్, డీఈఓ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

విశాఖకు జూన్ 8, 15, 22 తేదీలలో ఎంప్రెస్ విహార నౌక రాక..

అమరావతి, మే 30: విశాఖ నగరవాసుల్ని ఎంతో కాలంగా ఊరిస్తున్న విహారనౌకల సదుపాయం కొద్దిరోజుల్లో అందుబాటు లోకి రానుంది. ఎంప్రెస్ అనే పేరుగల నౌక విశాఖ నుంచి పుదుచ్చేరి మీదుగా చెన్నై వెళ్లి తిరిగి మళ్లీ విశాఖకు వచ్చే నెల రానుంది.ఆ నౌకలో విహరించాలనుకునేవారు ఎంచుకునే సర్వీసును బట్టి ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుందని విశాఖ నౌకాశ్రయం ఛైర్మన్ కె.రామ మోహనరావు వెల్లడించారు. ఆ సర్వీసు నడపడానికి నౌకాశ్రయ అధికారులను జె.ఎం.భక్షి సంస్థ ప్రతినిధులు సంప్రదించగా వారు ఆమోదముద్ర వేశారు. సుమారు 1500- 1800 మంది వరకు ఇందులో ప్రయాణించడానికి వీలుంది. ప్రస్తుతం విశాఖ నుంచి చెన్నై వరకు విహరించడానికి టిక్కెట్లు విక్రయిస్తున్నారు.

మొదటి సర్వీసు జూన్ 8న ఉదయం ప్రయాణికులతో రానుంది. అందులోని ప్రయాణికులు విశాఖలో సాయంత్రం వరకు విహరిస్తారు. ఆ నౌక విశాఖ నుంచి రాత్రి ఎనిమిది గంటలకు బయలుదేరి తొమ్మిదో తేదీ మొత్తం సముద్రంలోనే ప్రయాణిస్తుంది. 10వ తేదీ ఉదయం ఏడు గంటలకు పుదుచ్చేరి చేరుకుంటుంది. పుదుచ్చేరిలో రాత్రి ఏడుగంటల వరకు పర్యటించవచ్చు. ఆయా ఏర్పాట్లు కూడా సంస్థే చేస్తుంది. పుదుచ్చేరిలో రాత్రి ఏడు గంటలకు బయలుదేరి మరుసటి రోజు (నాలుగో రోజుకు) చెన్నైకు చేరుకుంటుంది. ఎంప్రెస్ విదేశీ విహార నౌక అయినప్పటికీ దీన్ని ప్రస్తుతం భారతదేశంలో మాత్రమే తిరిగేలా నిర్వాహకులు అనుమతులు పొందారు. దీంతో పాస్పోర్ట్ అవసరం లేదు. కస్టమ్స్ తనిఖీలు ఉండవు. నౌకలో అబ్బురపరచే పలు వసతులున్నాయి. ఫుడ్కోర్టులు, రెస్టారెంట్లు అందుబాటు లో ఉంటాయి. ఈతకొలను, ఫిట్నెస్ కేంద్రం తదితర సౌకర్యాలున్నాయి. ఉదయం వేళల్లో పలు కార్యక్రమాలను వీక్షించే సదుపాయం ఉంది. కాసినోను చూడడానికి అనుమతిస్తారు. పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నగదు చెల్లించి భుజించడానికి కూడా నౌకలో కొన్ని రెస్టారెంట్లు ఉన్నాయి. మద్యం, స్పా సర్వీసులు, కాసినోలో క్రీడలకు డబ్బులు చెల్లించాలి. విశాఖ నౌకాశ్రయానికి గతంలో కూడా కొన్ని నౌకలు వచ్చినా ప్రస్తుతం వచ్చే నౌకకు కొన్ని ప్రత్యేకతలున్నాయంటున్నారు. ఇంటీరియర్ స్టాండర్డ్ రూం, ఓషన్ వ్యూ స్టాండర్డ్ రూం, మినీ సూట్ రూం, సూట్ రూం పేరిట నాలుగు విభాగాలు నౌకలో ఉన్నాయి. ఒక్కో విభాగానికి ఒక్కో ధరను నిర్ణయించారు. అదే నౌక జూన్ 15న, 22వ తేదీన కూడా వస్తుంది.

ఒక వ్యక్తికి కరోనా.. పొరుగున నివసించే వేలాది మంది క్వారంటైన్

బీజింగ్, మే 30:క్వారంటైన్ నుంచి తప్పించుకుని నిబంధనలను ఉల్లంఘించి బహిరంగ ప్రదేశాల్లో తిరిగిన వ్యక్తికి కరోనా పాజిటివ్గా నిర్ధారణ అయ్యింది. దీంతో పొరుగున నివసించే వేలాది మందిని అధికారులు బలవంతంగా క్వారంటైన్ చేశారు. చైనా రాజధాని బీజింగ్లో ఈ సంఘటన జరిగింది. ఆ దేశాన్ని ఒమిక్రాన్ వేరియంట్ వణికిస్తున్నది. దీంతో రాజధాని బీజింగ్లో గత ఐదు వారాలుగా ప్రజలను ఇళ్లలోనే ఉండాలని అధికారులు ఆదేశించారు. అయితే 40 ఏళ్ల వ్యక్తి హోమ్ ఐసోలేషన్ నిబంధనలను ఉల్లంఘించాడు. కరోనా హైరిస్క్ జోన్గా ప్రకటించిన ఒక షాపింగ్ సెంటర్కు అతడు వెళ్లాడు. అలాగే తన ఇంటి చుట్టుపక్కల తిరిగాడు.

ఆదివారం ఆ వ్యక్తి కుటుంబానికి కరోనా పరీక్ష నిర్వహించగా అతడితోపాటు భార్యకు పాజిటివ్గా తేలింది. దీంతో పొరుగున ఉన్న ఐదు వేల మంది ప్రజలను నిర్బంధ హోమ్ ఐసోలేషన్లో ఉండాలని అధికారులు ఆదేశించారు. 250 మందిని ప్రభుత్వ క్వారంటైన్ కేంద్రానికి తరలించారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

కాగా, బీజింగ్లో కరోనా కేసులు తగ్గుతుండటంతో సోమవారం నుంచి ఆంక్షలను సడలించారు. ఆఫీసులు, బస్సు సర్వీసులను పునరుద్ధరించారు. సూపర్ మార్కెట్లు, సినిమా థియేటర్లు, పార్కులు, మ్యూజియంలను తెరిచారు. అయితే వీటిలో ప్రవేశంతోపాటు బహిరంగ ప్రదేశాలకు వెళ్లేందుకు కరోనా నెగిటివ్ రిపోర్ట్ను తప్పనిసరి చేశారు. మరోవైపు బీజింగ్లో స్కూళ్ల మూసివేత ఇంకా కొనసాగుతున్నది.

కందుకూరు మండలంలో సీహెచ్సీ ఏర్పాటు

రూ.22లక్షలతో యంత్రాల కొనుగోలు
మహిళా సంఘాలకు నిర్వహణ బాధ్యత

రంగారెడ్డి, మే 30: వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు ప్రభుత్వం వేగవంతంగా చర్యలు చేపట్టింది. చిన్న, సన్న కారు రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పరికరాలను అద్దెకు ఇచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కస్టమ్ హైరింగ్ సెంటర్ పేరుతో పథకాన్ని ప్రారంభించింది. ప్రభుత్వం ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద కందుకూరు మండలాన్ని ఎంపిక చేసింది. రూ.22లక్షలతో యంత్రాల పరికరాలను కొనుగోలు చేసింది. గ్రామాల్లో ఉన్న మహిళా పొదుపు సంఘాల ద్వారా చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ యంత్రాలను అద్దెకు ఇస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ బయట కంటే తక్కువ అద్దెకు రైతులకు వ్యవసాయ యంత్రాల పరికరాలను అందజేస్తున్నారు.

వ్యవసాయంలో ఆధునిక యంత్రాల వినియోగం పెరిగిన విషయం తెలిసిందే. కూలీలు కూడా దొరకకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సన్న, చిన్నకారు రైతులు లక్షలు వెచ్చించి యంత్రాలను కొనుగోలు చేసే స్తోమత లేకపోవడంతో పెద్ద రైతులను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులకు మేలు చేసేందుకు కస్టమ్ హైరింగ్ సెంటర్ పేరుతో నూతన పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాల ద్వారా స్థానిక రైతులకు తక్కువ అద్దెకు వ్యవసాయ ఉపకరణాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రభుత్వం మొదట ప్రతి నియోజకవర్గానికి ఒక మండలాన్ని ఎంపిక చేసి అక్కడ రైతులకు వ్యవసాయ యంత్రాల పరికరాలను అందజేయాలని నిర్ణయించింది. తరువాత దశలవారీగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో అద్దెకు వ్యవసాయ పనిముట్లు ఇచ్చే కేంద్రాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నది. వీటి కొనుగోలు నిర్వహణ బాధ్యత మహిళా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు అప్పగిస్తున్నారు. వ్యవసాయ యంత్రాలు పరికరాలు అద్దెకు ఇవ్వడంతో వచ్చే సొమ్ముతో సంఘాలు కూడా ఆర్థికాభివృద్ధి చెందుతాయి.

రాష్ట్ర ప్రభుత్వం కందుకూరు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి కస్టమ్ హైరింగ్ సెంటర్ పథకం ద్వారా రూ.22లక్షలను వెచ్చించి వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేసింది. ఈ పథకంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. సన్న, చిన్నకారు రైతులు యాంత్రిక, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుచేస్తే అధిక ఉత్పతులు సాధించడానికి దోహదపడుతాయి.

-ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుంది. జిల్లాలోనే కందుకూరు మండలాన్ని ఎంపిక చేసి వ్యవసాయ పరికరాలను అద్దెకు ఇవ్వడం సంతోషంగా ఉంది. డ్వాక్రా మహిళలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారు. యంత్రాలు కొనుగోలు చేసే స్తామతలేని పేదవారికి అద్దె పరికరాలు ఎంతో ఉపయోగపడుతాయి. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.